# విద్యార్థి వెలుగు

Volume III-Issue II

February 2020




# Exams-పరీక్షలు



– అతిథి సంపాదకీయం

# పరీక్షకు నిలువు

"వెండికి మూస తగినది, బంగారుకు కొలిమి తగినది హృదయ పరిశోధకుడు యెహోవాయే" – సొలొమోను

ఓటమి పాలు కాకుడదనే ఉద్దేశంతోనే పరీక్షించడం జరుగుతుంది. నాణ్యత, దృఢత్వం, మన్నిక మొదలైన వాటిని దృష్టిలో ఉంచుకొని ఒక వస్తువును పరీక్షిస్తున్నామంటే ఆ విషయాలలో అది విజయాన్ని పొందాలన్నదే ఉద్దేశం, పరీక్ష తరువాత మాత్రమే నాణ్యతకు సంబంధించిన చిహ్నం ముద్రించడం జరుగుతుంది. ఆ చిహ్నం ఆ వస్తువు అన్నీ పరీక్షలను ఎదుర్కొని విజయం సాధించిందని తెలియజేస్తుంది. వినియోగదారుడు అందుకే ఆ చిహ్నం కోసం వెదుకుతాడు. అది కనిపించగా చిరునవ్వుతో ఆ వస్తువును సొంతం చేసుకుంటాడు. కాబట్టి 'పరీక్ష' వస్తువుకు విలువ నిచ్చింది.

"నీవు ఆశీర్వాదముగా నుందువు" అని దేవుడు అబ్రాహాముతో అంటాడు. ఆశీర్వదించి, అనేక తరాలకు ఆశీర్వాదముగా చేయుటకు దేవుడు అబ్రాహామును ఎన్నో పరీక్షల ద్వారా తీసుకు వెళ్ళాడు. ఎక్కడికి వెళ్ళవలెనో అది ఎరుగనప్పటికి దేవుని పిలుపు చొప్పున అన్నీ విడిచి ప్రయాణం ప్రారంభించాడు. తన ప్రయాణంలో లోతు ద్వారా లోతైన పరీక్షలో ఎంపిక చేసుకొనే స్వాతంత్ర్యం లోతుకిచ్చి పరీక్షలో నెగ్గాడు. మృతతుల్యమైన దశలో అబ్రాహాము శారా మాట వినడంతో ఇష్మాయేలు జనాంగానికి కారకుడయ్యాడు. అందుకే ఈ సంఘటన తరువాత దేవుడు " నా సన్నిధిలో నడుచుచూ నిందారహితుడవై యుండుము" అని కోరుతాడు. తరువాత  గెరారు అనుభవంలో భయంతో అబద్ధమాడి విశ్వాసపరుగులో వెనుకబడినా దేవుని కాపుదల అబ్రాహామును పందెంలో నిలిచేటట్లు చేసింది. అబ్రాహాము జీవితంలో పతాక సన్నివేశం... ముసలితనంలో దేవుడు తనకిచ్చిన కుమారుని దహనబలిగా అర్పించమని  అడిగినప్పుడు మౌనంగా మోరియా పర్వత దిశగా తన అడుగులు వేశాడు. బలిపీఠము కట్టి తన కుమారుని వధించడానికి తన చెయ్యి చాపి కత్తి ఎత్తేంత వరకు దేవుని పరీక్ష కొనసాగుతూనే ఉంది. పరలోకము నుండి దేవుని దూత పిలుపుతో పరీక్ష ముగిసింది. అబ్రాహాము 'విశ్వాసులకు తండ్రి' అని ముద్రించబడ్డాడు. అత్యున్నత శిఖరాన్ని అందుకోవడానికి పరీక్ష మానవ జీవితంలో తప్పనిసరి. స్థిరపరచబడడానికి, బలపరచబడడానికి 'పరీక్ష' ఒక సాధనం.

చెదిరిన వారిని ప్రోత్సహిస్తూ "నశించుసోవు సువర్ణము అగ్ని పరీక్ష వలన శుద్ధపరచబడుచున్నది గదా? దానికంటె అమూల్యమైన మీ విశ్వాసము శోధనలచేత పరీక్షకు నిలచినదై, యేసు క్రీస్తు ప్రత్యక్షమైనప్పుడు మీకు మెప్పును, మహిమయు, ఘనతయు కలుగుటకు కారణమగును" అని పేతురు అంటాడు.

విశ్వాసము పరీక్షింపబడుతుంది. పరీక్ష లేకుండా క్రైస్తవ జీవితానికి అర్థం లేదు.

ఇది పరీక్షల సమయం. విశ్వాస విద్యార్థికి కూడా. ఒక సంవత్సరం పాటు పొందిన శిక్షణ పరీక్షకు రావడం తప్పనిసరి. ఈ పరీక్షలో అతని జ్ఞానాన్ని, జ్ఞాపక శక్తిని, ఓర్పును, సమయసూర్తిని ఇంకా ఎన్నో విషయాలను పరీక్షించడం జరుగుతుంది. విద్యార్థి పరీక్షకు సిద్ధపడాలి. తన మెదడుకు పదును పెట్టాలి. నేర్చుకోవడానికి సిద్ధపడాలి. నైపుణ్యాన్ని పెంచుకోవాలి. అంతకంటే మిన్నగా ఒక విశ్వాస విద్యార్థి దేవుని పై ఆధారపడడం నేర్చుకోవాలి.

"వెండికి మూసతగినది. బంగారుకు కొలిమి తగినది, హృదయ పరిశోధనలకు యెహోవాయే"

దేవుని సన్నిధిలో, వాక్యం వెలుగులో హృదయం పరిశోధించబడాలి. దేవుని దృష్టికి నిందారహితుడుగా కనిపించాలి. అది దేవుని యిష్టం. ఆయన ఇష్టాన్ని చేయడానికి తీర్మానించుకున్నప్పుడు ఎంత కష్టమైన, పరీక్షనైనా దాటవచ్చు. విజయాన్ని పొందాలన్నదే దేవుని ఉద్దేశం. అందుకే పరీక్ష తప్పనిసరి.

– సహో. విజయ్ ప్రసాద్
సికింద్రాబాద్.

**February 2020**
**VIDYARTHI VELUGU**
A publication of the UESI-TS
Publication Trust

# contents


1. "పరీక్షల యుద్ధానికి సిద్ధమేనా ?" సిద్ధపడదాం 4
2. విశ్వాసి జీవితంలో పరీక్షలు 6
3. దేవుని సార్వభౌమత్వము 8
4. పరీక్షలు 11
5. బ్లెయిజ్ పాస్కల్ 13
6. యోవాబు 20
7. DO YOU HAVE MILD COLD AND FEVER 25
8. తరచుగా అడిగే ప్రశ్నలు 27



## EDITORIAL BOARD

Editor and Publisher:
Mr. Sudhir Kumar Gaddam, Hyderabad.
Managing Editor: Mr. Vijay Prasad, Hyderabad.
Litt. Dept. Secretary: Mr.Nani Babu, Hyderabad.
**Members:**
Dr. Mercy Sujatha, Hyderabad.
Mrs. Ruth Vinay, Rangareddy.
Mr. Michael Fernandez, Hyderabad.
Mr. Simon, Hyderabad.
Mr. Enoch.Y., Khammam.



## UESI-TS Account Details

Account Name: UESI-TS
Bank: State Bank of India
Branch: Barkatpura A/c. No.:**35233350086**
IFSC code: SBIN0007641
Kindly inform the office after depositing
Ph. 7386598974/ 8074042465

## V V & LITERATURE ACCOUNT DETAILS

Name – UESI PUBLICATION TRUST
A/C NO – 0624101037187
Bank – Canara Bank
Branch – East Maredpally,Secunderabad
IFSC – CNRB0000624
Kindly inform office or SMS after depositing amount to
Cell – 7386598974/ 8074042465
Note:This account is only for VV & Literature Purchases


**Themes (March'20 to June'20)**

March'20 - Woman – స్త్రీ
April'20 - Resurrection – పునరుత్థానం
May'20 - Self Esteem – ఆత్మగౌరవం
June'20 - Peer pressure – తోటివారి ఒత్తిడి

# ఆలోచిద్దాం! ఆచరిద్దాం!

ముందున్నారు మనవాళ్ళు మాదిరిగా మనకెంతో
సంతసిస్తూ సన్మానిస్తూ చేసిన పనిని స్మరిస్తూ
పులకిస్తూ పరవసిస్తూ ప్రశంశిస్తూ
మీరున్నారు మా ముందు మీ ప్రేమ అమోఘం
మీ కష్టం మీ తాగ్యం మరువలేము
మీ ఫలం మేమంటూ, మా బ్రతుకులో మీ
ప్రాత మరువలేమంటూ...
ప్రభువు కొరకు వారి ప్రేమను, పరిచర్య
పట్ల వారికి ఉన్న ప్రీతిని
చూస్తూ... ఆనందిస్తూ...? కదలకుండా
కూర్చున్నావా?
నీ తరువాతి వారి కోసం చూస్తున్నావా?
నీ ముందున్న వారు చేసారు, నీ తరువాతి
వారు చేస్తారు
మరి నీ సంగతి ఏమిటీ?
ఇంత గొప్ప సాక్షి సమూహం నీ ముందు ఉంది
నీ పని ఎక్కడ? పరలోకంలో నీ స్థానం
ఎక్కడ? ఆలోచించావా?
పని చేసిన వారు ముందుండగ, మాదిరిగా
నిలబడగా
అలుపెరుగక సాగుతుండగా...
స్వనీతిని వదిలి చిత్తశుద్ధితో ఐక్యత, ప్రేమ,
ప్రార్థనలో సాగుదామా?
నీ తరం వారితో ఐక్యతతో తరువాతి వారి
కొరకై ప్రార్థనతో కూడిన ప్రేమతో నిండిన
సేవ చేద్దామా!

– సహోదరి.సుష్మా ప్రభాకర్
స్టాఫ్, సంగారెడ్డి.



– వాక్యానుసారం

# "పరీక్షల యుద్ధానికి సిద్ధమేనా ?" సిద్ధపడదాం......

పరీక్షలు అనేవి విద్యార్థుల సామర్థ్యాలను అంచనా వేయడానికి నిర్వహించేవి. ప్రతీ ఒక్క విద్యార్థి తరగతి గదిలో నేర్చుకున్న విషయాన్ని ఎంతమేరకు అర్థం చేసుకొని తన సామర్థ్యాన్ని పెంచుకున్నాడో తెలుసుకోవడానికి, ఆ సామర్థ్యం తాను తరువాత చదివే తరగతికి ఎంత ఉపయోగపడుతుందో తెలుసుకోవడానికి ఈ పరీక్షలు అనేవి నిర్వహిస్తారు. విద్యాసంవత్సరం ప్రారంభం నుండి మొదలై, చివరలో ప్రత్యేక పరీక్షలతో ముగించబడుతుంది. అంటే విద్యార్థికి పరీక్షలనేవి సర్వసాధారణం. కాబట్టి మొదట పరీక్షలంటే భయాన్ని విడనాడాలి. అయితే సంవత్సరం మొత్తంలో నిర్వహించే పరీక్షలు 'ఒక ఎత్తైతే, చివరి పరీక్షలు ప్రత్యేకమైనవి, అలాగే మన పూర్తి సామర్థ్యాన్ని వెలికితీసేవి. కాబట్టి సరైన సిద్ధపాటు ఉంటే, చక్కటి ఫలితాన్ని పొందవచ్చు.

ప్రభువును నమ్మిన బిడ్డలంగా, క్రీస్తును వెంబడించే శిష్యులముగా, క్రైస్తవ విద్యార్థిగా మన సిద్ధపాటు ప్రత్యేకంగా ఉండాలి. లేదంటే అనుకున్న ఫలితం రాకపోగా, కళాశాలల్లో సాక్ష్యం కొల్పోయే ప్రమాదం ఉంది. కాబట్టి పరీక్షలకు అన్ని విధాలుగా సిద్ధపడాలి. టీచర్స్ సలహా తీసుకుంటూ, అర్థం కాని ప్రతి విషయాన్ని అడిగి తెలుసుకొని నేర్చుకుంటే చక్కగా రాయగలుగుతాం.

విద్యార్థికి తాను అనుకున్న ఫలితాలు రాకపోవడానికి అనేక రకాల కారణాలుంటాయి. కొందరు ఫెయిల్ అవుతారు. కొందరికి తక్కువ మార్కులు వస్తాయి. బాగా చదివే పిల్లవాడికి సైతం తాను అనుకున్న మార్కులు రాకపోవడం... వీటన్నిటికి కారణం సరైన సిద్ధపాటు లేకపోవడమే. పరీక్షా సమయంలో క్రైస్తవ విద్యార్థిగా నీ మానసిక, ఆరోగ్య మరియు ఆత్మీయ విషయంలో ఏ మాత్రం నిర్లక్ష్యం వహించినా గానీ, అనుకున్న ఫలితాలు రాబట్టలేవు. వీటితోపాటు, నీ సిద్ధపాటును ఆటంకపరిచే మరి ఏదైనా ఉన్నదేమో ఆలోచించి, ఆటంకపరిచే వస్తువు అయినా గానీ, వ్యక్తులైనా గానీ వాటి నుంచి దూరంగా ఉండాలి. నీ చుట్టూ ఉన్న పరిస్థితుల ప్రభావం నీ మీద ఎంత ఉందో కూడా గ్రహించాలి. అప్పుడే నీవు సరైన సిద్ధపాటును కలిగివుంటావు.

ప్రభువు మనకు అతి సమీపముగా ఉండి, ప్రతీ అవసరమును తీర్చడానికి ఎల్లవేళలా సిద్ధంగా ఉంటాడు. అయితే మరి ముఖ్యంగా, ఈ పరీక్షా సమయంలో ఆయన సహాయాన్ని పొందడానికి నీవు సిద్ధంగా ఉన్నావా ? లేదా అనేది ప్రాముఖ్యం. యాకోబు 1:5లో మనకు మంచి వాగ్దానం ఉంది. "మీలో ఎవనికైనను జ్ఞానము కొదువగా ఉన్న యెడల అతడు దేవుని అడుగవలెను. అప్పుడది అతనికి అనుగ్రహింపబడును." కాబట్టి పరీక్షకు సిద్ధపడే నీకు దేవుడిచ్చే జ్ఞానం చాలా ప్రాముఖ్యమైనది. అయితే నీవు ఎలా అడుగుతున్నావు అనేది కూడా ముఖ్యమే. షరతు (యాకోబు 1:6) ఏమిటంటే.... "అయితే అతడు ఏమాత్రము సందేహింపక, విశ్వాసముతో అడుగవలెను." కాబట్టి నీ విశ్వాస సహితమైన ప్రార్థనే నీ సిద్ధపాటుకు పూర్తి ఆధారం.

## సిద్ధపాటులో మనలను ఆటంకపరిచేవి

పరీక్షల కోసం సిద్ధపాటులో విద్యార్థికి 'సమయం' చాలా కీలకమైనది. "దినములు చెడ్డవి గనుక, మీరు సమయమును పోనియ్యక, సద్వినియోగం చేసికొనుచు, అజ్ఞానులవలె కాక, జ్ఞానులవలె నడుచుకొనునట్లు జాగ్రత్తగా చూచుకొనుడి..." (ఎఫెసి 5:15) కాబట్టి సమయాన్ని ఎంతబాగా సద్వినియోగం చేసుకుంటామో, అంత మంచి ఫలితాన్ని రాబట్టవచ్చు.

కానీ ఈ విలువైన సమయాన్ని దొంగిలించేవి, ఆటంకపరిచేవి చాలా వున్నాయి. వాటిలో కొన్నింటిని చూద్దాం.

**సెల్‌ఫోన్లు :-** చదువుకునే విద్యార్థుల్లో ఇంటర్ నుండి పిజి వరకు దాదాపుగా 98% విద్యార్థుల దగ్గర సెల్‌ఫోన్లు ఉంటాయి. అతి ఎక్కువగా, విద్యార్థి విలువైన సమయాన్ని దొంగిలించే సాధనం. అవసరాలు తీర్చే వస్తువే కానీ, అనవసరంగా మారింది. కాసేపే గదా అని మొదలుపెట్టి, అసలు సమయం అంతా వృధా చేసుకుంటారు. కాబట్టి ఈ సమయంలో ఈ సెల్‌ఫోన్ల వాడకం తగ్గించి, పుస్తకాలను చదవటానికి జాగ్రత్త పడాలి.

**టి.వి.లు :-** ఈ మధ్యకాలంలో విద్యార్థులు హాస్టల్లో ఉన్నా, రూమ్స్‌లో ఉన్నా అలాగే ఇంట్లో ఉన్నా.... అక్కడ టి.వి.లు ఉండటం సహజం అయిపోయింది. ఇది సెల్‌ఫోన్లకు అదనంగా ఆటంకపరిచే కీలక వస్తువు. దీనికి ఖచ్చితంగా దూరంగా ఉంటే తప్ప సరిగ్గా సిద్ధపడలేవు.

**స్నేహితులు :-** మనవాళ్ళే అని రాజీ పడతాం. కాసేపు పనికి అని పిలిచి, సమయం అంతా వృధా చేస్తాడు. తిరిగి ఎదురు చెప్పలేని పరిస్థితి. స్నేహితుడు కాబట్టి వెళ్ళక తప్పదని కొందరు భావిస్తుంటారు. కావాలని ఆటంకపరుస్తున్నాడని అనిపిస్తే దూరం పెట్టు, తెలియక చేస్తే నచ్చజెప్పు. స్నేహితుల బెడద, ఎక్కువగా రూమ్స్ మరియు హాస్టల్లో ఉన్న వాళ్ళకు ఎక్కువగా ఉంటుంది. ఆటంకపరిచే స్నేహితులను దూరంగా పెట్టడమే మంచిది.

**ఇంటివాళ్లు :-** ఎవరైతే ఇంటి దగ్గర్నుంచి కళాశాలకు వెళ్లి చదువుతున్నారో, వారికి ఈ పరీక్షా సమయంలో ఇంటి వాళ్ల నుంచి ఖచ్చితంగ ఆటంకం ఉంటుంది. ఇంట్లో టి.వి. మరియు సెల్‌ఫోన్లు సాధారణంగా ఉండేవే. అదనంగా ఇంటిపని ఒక ఆటంకంగా మారుతుంది. ఇంట్లో పరిస్థితులు కొంతమేరకు ప్రభావం చూపిస్తాయి. కాబట్టి ఇలాంటప్పుడు ఒక చక్కని ప్రణాళిక వేసుకోవాలి. ఏ సమయంలో ఏ పని చేయాలో నిర్ణయించుకొని, రాత్రికి కాస్త ఎక్కువ సమయం సిద్ధపాటుకు కేటాయిస్తే, ఇంటివాళ్ళ బారి నుండి తప్పించుకోవచ్చు.

"నీ పనుల భారము యెహోవా మీద నుంచుము అప్పుడు నీ ఉద్దేశములు సఫలమగును" (సామె 16:3) కాబట్టి మన పనిలో గాని, మరి దేనిలోనైనా గాని ప్రభువు మనకు సహాయుడు. ఈ ధైర్యంతో ఇంట్లో సిద్ధపడవచ్చు.

విశ్వాస విద్యార్థిగా ఒక విషయం గుర్తుపెట్టుకోవాలి. విద్యార్థిగా చదువు... విశ్వాసిగా ఆత్మీయత, విద్యార్థికి చదువులో పరీక్ష, విశ్వాసికి ఆత్మీయ పరీక్ష ఎల్లప్పుడూ ఉండేవే. కాబట్టి చదువు కారణంగ ఆత్మీయతను, ఆత్మీయత కారణంగా చదువును అసలు నిర్లక్ష్యం చేయకూడదు. ఈ రెండింటిని బ్యాలెన్స్ చేయగలిగినప్పుడు మాత్రమే విశ్వాస విద్యార్థిగా సక్సెస్ అవుతావు. అప్పుడే మంచి సాక్ష్యాన్ని పొందుకుంటావు.

పరీక్షల సమయం కాబట్టి కొంత టెన్షన్ ఉండటం సహజమే. ఐతే ఇ.యు. విద్యార్థిగా చాల పెద్ద టాస్క్ ఉంటుంది. చదువు – ఆత్మీయత మరియు పరిచర్య... ఈ మూడింటిని బ్యాలెన్స్ చేయవలసి ఉంటుంది. పరిచర్య పరంగా ఎక్కువ ప్రోగ్రామ్స్ లేకపోయినా గాని, కొన్ని చోట్ల బైబిల్ స్టడీస్, ప్రేయర్ సెల్స్ అలాగే చిన్న చిన్న గ్యాదరింగ్స్ ఉంటూనే ఉంటాయి. ఏప్రిల్ మరియు మే నెలల్లో ఎల్.టి. క్యాంప్ ఉంటుంది కాబట్టి డెలిగేట్స్‌ను స్థిరపరచాల్సి ఉంటుంది. ఈ పని అందరిది కాకపోయినా గానీ కొందరు చేయవసిందే. కాబట్టి ప్రణాళిక బద్ధంగా సమయాన్ని వినియోగించుకుంటే మంచి ప్రిపరేషన్ ఉంటుంది.

**సరైన సిద్ధపాటుకు సోపానాలు :-**

**1. శారీరక సిద్ధపాటు :-** 'ఆరోగ్యమే మహాభాగ్యం' అన్నారు పెద్దలు. మంచి ఆరోగ్యం లేనిది పరీక్షకు సరిగ్గా సిద్ధపడలేము. సంవత్సరం మొత్తంలో నీవు ఎలా ఉన్నాగాని, ఈ కీలక సమయంలో ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకూడదు. ఎగ్జామ్స్ టైమ్ కాబట్టి విద్యార్థులకు నిద్రలేమి బాగా ఉంటుంది. ఎందుకంటే రాత్రిళ్ళు ఎక్కువ సమయం చదువుతారు. వీరిలో కొందరు ఉదయాన్నే పెందలకడనే లేచే వాళ్లున్నారు. అలాగే ఉదయం చాలా ఆలస్యంగా లేచేవాళ్లు ఉన్నారు. కానీ ఇది సరికాదు. ఇలా చేస్తే ఆరోగ్యం ఖచ్చితంగా బలహీనం అవుతుంది. అలాగే తలనొప్పి, ఆకలి వేయకపోవడం జరుగుతుంది. అందుకనే క్లాస్‌రూమ్‌లో ఏ లెక్చరర్ అయినా ఈ పరీక్షా సమయంలో నిద్రకు, తిండికి పక్కా ప్రణాళిక ఉండాలి అంటారు. ఎక్కువమంది విద్యార్థులు ఈ విషయాన్నే ఎక్కువగా నిర్లక్ష్యం చేస్తారు. అందుకనే చాలామంది అనారోగ్యం పాలవుతున్నారు. శరీరానికి కనీసం 6గంటల నిద్ర అవసరం. అలాగే మూడు పూటలు భోజనం చేయాలి. దగ్గు, జలుబు, జ్వరం లాంటివి ఎదున్నా ఆలస్యం చేయకుండా డాక్టర్ని సంప్రదించడం మంచిది. ఇల్లు, హాస్టల్ మరియు రూమ్‌లో ఉండే ఎవరైనా సరే ఈ రకంగా ఆరోగ్యం విషయంలో జాగ్రత్త

వహించినట్లయితే, పరీక్షకు మంచి శారీరక సిద్ధపాటు కలిగిఉండవచ్చు.

**"బద్ధకముగా పనిచేయువాడు దరిద్రుడగును... శ్రద్ధగలవాడు ఐశ్వర్యవంతుడగును" (సామె 10:4)**

**2. మానసిక సిద్ధపాటు :-** మంచి శారీరక సిద్ధపాటు ఉంటే, సగం మానసికంగా సిద్ధంగా ఉన్నట్లే, ఏఏ విషయాల్లో మనం మానసికంగా ధృడంగా ఉండాలి ? చూద్దాం!

- రాయబోయే ప్రతీ సబ్జెక్టుపై పూర్తి అవగాహన ఉండాలి.
- ఒకవేళ ఆ సబ్జెక్టులోని అన్ని అంశాలు చదవలేకపోతే, ఎగ్జామ్‌లో వచ్చే కొన్ని ముఖ్యమైన ప్రశ్నలు పూర్తిగా వచ్చేవరకు ప్రిపేర్ కావాలి.
- చాలామంది బుక్స్‌గాని, నోట్స్ గాని చూసుకుంటూ ప్రిపేర్ అవుతూ ముందుకు వెళుతుంటారు. కానీ అదే ప్రశ్న ఎగ్జామ్‌లో వస్తే సరిగ్గా రాయలేకపోవటం జరుగుతుంది. కాబట్టి ప్రిపేర్ అయినవి చూడకుండా రాస్తూ ప్రాక్టీస్ చేసినట్లయితే మానసికంగా ఆ సబ్జెక్టు విషయంలో సంతోషంగా ఉండవచ్చు.
- ఈ సమయంలో కొత్త విషయాలు నేర్చుకోకపోవడం మంచిది. ఎందుకంటే ఇప్పుడు కొత్తగా ఏది ప్రిపేర్ కావాలన్నా గాని సమయం ఎక్కువ పడుతుంది.
- ఈ సమయంలో ఎక్కువగా ప్రశాంతంగా ఉండేటట్లు చూసుకోవాలి.
- నిన్ను ఆటంకపరిచే ప్రతీ వాటిని పసిగట్టి, వాటికి దూరంగా ఉండాలి.
- నీ సిద్ధపాటు నిన్ను ఒత్తిడికి గురి చేయకుండా, తృప్తిగా ఉండేటట్లు చూసుకోవాలి.
- టెక్నాలజీ బాగా అభివృద్ధి చెందిన కాలం కాబట్టి, ఏ సమయంలోనైనా, సెల్‌ఫోన్స్ బాగా ఆకర్షిస్తాయి. కాబట్టి వాటిని తక్కువగా అవసరానికే వాడాలి.
- సంవత్సరం మొత్తంలో నేర్చుకొన్నది రివిజన్ చేసుకొనే సమయం. కాబట్టి ఎలాంటి సందేహాలున్నా గాని లెక్చరర్స్‌ను అడిగి నివృత్తి చేసుకొని, బట్టీ విధానానికి స్వస్తి పలకాలి.

"జ్ఞానము గలవాడు విని పాండిత్యము వృద్ధి చేసికొనును". (సామె 1:5)

కాబట్టి జ్ఞానయుక్తంగా, ప్రతీ సబ్జెక్టును చక్కగా నేర్చుకున్నట్లైతే మంచి మానసిక సిద్ధపాటును పొందుకుంటావు.

**3. ఆత్మీయ సిద్ధపాటు :-** ఇది చాలా ప్రాముఖ్యమైనది. విశ్వాస విద్యార్థిగా శారీరకంగా 'ఆరోగ్య' విషయంలో, మానసికంగా సబ్జెక్టు విషయంలో ఎంత జాగ్రత్త వహిస్తామో, ఆత్మీయంగా దేవుని విషయంలో అంతే జాగ్రత్త కలిగి ఉండాలి. ఒక విశ్వాసిగా మనకు వ్యక్తిగతంగా అన్నిటికంటే దేవుడే ప్రథమం. దీనిలో ఏమాత్రం సందేహం లేదు. కాబట్టి మొదటగా నీవు ఆ దేవునితో వ్యక్తిగతంగా సహవాసం చేస్తున్నావా లేదా అనేది ప్రాముఖ్యం.

చాలామంది విశ్వాస విద్యార్థులు, చురుకైన వాళ్లే ఈ ఎగ్జామ్స్ సమయంలో ఆత్మీయంగా బలహీన పడిపోతుంటారు. ఇది చాలా ప్రమాదం. నీవు ఇంటర్, డిగ్రీ, పి.జి మరి ఏ కోర్సు చదువుతున్నవాడవైనా గానీ నీ దేవునితో వ్యక్తిగతంగా సహవాసం లేకపోతే.... రోజులో మొదటి సమయం ఆయనకు ఇవ్వకపోతే, నీ ప్రతీ అవసరం మొదట ఆయనతో చెప్పకపోతే, దేవుడు ఏర్పాటు చేసిన సంఘ సహవాస క్రమం ఆరాధనకు హాజరు కాకపోతే... నీవు చాలా ప్రమాదంలో ఉన్నట్లే లెక్క. కాబట్టి జాగ్రత్త. పరీక్షకు నీవు ఎన్ని గంటలు ప్రిపేర్ అయినా గానీ దేవునితో ప్రతిరోజు తృప్తిగా గడపకపోతే అంతా వృథాయే అవుతుంది.

ఆత్మీయముగా సంసిద్ధత అగుటకు నీతోటి విశ్వాస విద్యార్థులు గానీ, గ్రాడ్యుయేట్స్ గానీ ఎంతగానో సహకరిస్తారు. కాబట్టి వారి సలహాలను సైతం ఎప్పటికప్పుడు తీసుకుంటూ, ఆత్మీయంగా బలంగా ఉండుటకు ప్రయత్నం చేయాలి. అప్పుడు ఆత్మీయంగా దేవుడు పెట్టే పరీక్షలోనైనా, సాతాను శోధనలోనైనా జయాన్ని పొంది మంచి సిద్ధపాటును కలిగిఉండవచ్చు.

చాలా మందికి పరీక్షలు దగ్గరపడే కొద్ది భయం, టెన్షన్ పెరుగుతూ ఉంటుంది. మనకు ఇవి అవసరం లేదు. "యెహోవా యందు భయభక్తులు గలిగియుండుటయే జ్ఞానానికి మూలం" (సామె 9:10). కాబట్టి దేవుని యందు భయంతో చదివితే, పరీక్షలంటే భయం పోతుంది. కళాశాలల్లో సాక్ష్యాన్ని లేపే క్రీస్తు శిష్యులం గనుక.. పరీక్షల సమయం అని నిర్లక్ష్యం చేయకుండా వ్యక్తిగతంగా క్వయిట్ టైమ్, ప్రార్థన మరియు సంఘ కార్యక్రమానికి యదావిధిగా హాజరు కావడం ద్వారా నీవు మంచి ఆత్మీయ సిద్ధపాటును కలిగిఉంటావు.

కాబట్టి ప్రియ సహోదరుడా, సహోదరి, ఈ పరీక్షల సమయంలో దేవుడిచ్చు జ్ఞానం, తెలివి మరియు వివేచనతో చక్కటి సిద్ధపాటును కల్గి, క్రీస్తే గురిగా, గమ్యంగా కల్గి... దేవుడే బలంగా, దేవుడిచ్చు సర్వాంగ కవచమును ఆయుధంగా ధరించి... పరీక్షల యుద్ధానికి సిద్ధపడతారని ఆశిస్తున్నాను.

ప్రభువు మీకు సహాయం చేయును గాక.

**- సహో.డి. రాము,**
మ్యాథ్స్ లెక్చరర్, కాటారం.



# విశ్వాసి జీవితంలో పరీక్షలు

క్రైస్తవ విశ్వాస జీవితంలో శ్రమలు, శోధనలు సహజం. ఒక క్రైస్తవ విశ్వాసి ఈ అనుభవాల్లో గుండా తప్పక వెళ్ళాలి. అయితే శ్రమలు, శోధనలు ఒక్కొక్క విశ్వాసికి ఒక్కొక్కరకంగా ఉండవచ్చు. అయితే దేవుని అనుమతి లేకుండా ఇది మన జీవితంలోనికి రాలేదు అని గ్రహింపు, ఒప్పుదల ఒక విశ్వాసికి ఉండాలి. ఆ విషయాన్ని యేసు క్రీస్తు ప్రభువువారే తన మాటల్లో చెప్పారు " లోకంలో మీకు శ్రమ కలుగును అయినను ధైర్యం తెచ్చుకొనుడి. నేను లోకమును జయించి యున్నాను" (యోహాను 16:33). పౌలు భక్తుడు ఫిలిప్పీయులకు వ్రాస్తూ " క్రీస్తు నందు విశ్వాసముంచుట మాత్రమే గాక ఆయన పక్షమున శ్రమపడుటయు ఆయన పక్షమున మీకు అనుగ్రహింపబడెను" (ఫిలిప్పీ 1:30). ఇక్కడ మనం తెలుసుకోవలసింది తన కుమారుని సహవాసమునకు మనల్ని పిలిచిన దేవుడు నమ్మదగినవాడు (1 కొరింథీ 1:9) కనుక ప్రతి పరిస్థితిలో ఆయన మనకు సహాయం చేస్తాడు, నడిపిస్తాడు.

## పరీక్షలు ఎందుకు?

**దేవుడు పరీక్షలను అనుమతిస్తాడు:** యోబు భక్తుని జీవితంలో దేవుడు శ్రమలను అనుమతించాడు. ఈ విషయాన్ని స్పష్టంగా యెరిగి తను ఇలా అంటాడు. మనము దేవుని వలన మేలు అనుభవించుదుమా, కీడును మనము అనుభవింపతగదా (యోబు 2:10). ఆయన నన్ను శోధించిన తరువాత నేను సువర్ణము వలె కనబడుదును. నా పాదములు ఆయన అడుగు జాడలు విడువక నడిచినవి (యోబు 23:10) కనుక మన జీవితంలో ప్రతి శ్రమను అనుమతించినవాడు దేవుడే. ఆ విషయాన్ని మనం అర్థం చేసుకుంటే మన విశ్వాస జీవితాన్ని దేవునికి మహిమకరంగా కొనసాగించగలం.

**1)విశ్వాసిని పరీక్షించడానికి:** విశ్వాసి తన ఆత్మీయ జీవితంలో పరీక్షింపబడతాడు అనేది అబ్రాహాము జీవితంలో మనం చూడవచ్చు. "ఆ సంగతులు జరిగిన తరువాత దేవుడు అబ్రాహామును పరిశోధించెను" (ఆ.కా 22:1). ప్రతి పరీక్ష దేవుని నుండి వచ్చినది. కాని ప్రేరణ సాతాను నుండి వచ్చేది, చెడ్డది. దేవుడు మన విశ్వాసాన్ని పరీక్షించడానికి, నలగగొట్టడానికి అనేక విషయాలు నేర్పించడానికి మనల్ని పరీక్షల ద్వారా తీసుకొని వెళ్తాడు. మన విశ్వాస జీవితంలో ఈ పరీక్షలు ఎదుర్కొన్నప్పుడు దేవుని సహాయం అనుభవించాలి మరియు కొనసాగించాలి. అబ్రాహాము ఆ పరీక్షల గుండా వెళ్ళాడు. భౌతికంగా తన కుమారుడ్ని బలిగా అర్పించలేదు అయితే వాస్తవానికి ఆయన మనస్సులో తన ఒక్క కుమారుడైన ఇస్సాకును బలి అర్పించాడు (హెబ్రీ 11:17). నీవు దేవునికి భయపడువాడవని ఇందువలన నాకు కనబడుచున్నదనెను (ఆ.కా 22:12). దేవుని పరిశోధనలో అబ్రాహాము సఫలీకృతుడయ్యాడు.

**2)శిక్షణ చేయుటకు:** నా కుమారుడా, యెహోవా శిక్షను తృణీకరింపవద్దు ఆయన గద్దింపునకు విసుకవద్దు. తండ్రి తనకు ఇష్టుడైన కుమారుని గద్దించు రీతిగా యెహోవా తాను ప్రేమించు వారిని గద్దించును (సామె 3:11-12) దేవుడు చాలాసార్లు మన వ్యక్తిగత ఆత్మీయ జీవితంలో లోపాలను, బలహీనతలను, సరిచేసుకోవలసిన విషయాలను గూర్చి గద్దించి, హెచ్చరించినప్పుడు, లోబడనప్పుడు విశ్వాసిని క్రమ శిక్షణ చేయడానికి పరీక్షలు అనుమతిస్తాడు. అయితే ఇది మన మేలు కొరకే అన్న విషయాన్ని మనం గుర్తుంచుకోవాలి.

**3)స్వచిత్తమును తీసివేయుటకు:** చాలా సార్లు అవసరాలు, పరిస్థితులు దృష్ట్యా మనం సొంత నిర్ణయాలు కొన్ని ముఖ్యమైన విషయాలలో తీసుకుంటాము. అవి మంచిగానే అనిపించవచ్చు. ఉదా:అబ్రాహాము నివసిస్తున్న దేశంలో కరువు భారంగా ఉన్నందున ఐగుప్తులో నివసించుటకు వెళ్ళడం మంచి విషయం కావచ్చు కాని సొంత నిర్ణయం (ఆ.కా 12:10). ఆ తరువాత తాను ఎదుర్కొన్న శ్రమ, దేవుడు జోక్యం చేసుకొని రక్షించడం చూస్తాం. దావీదు ఎంతో యుద్ధశాలి అయి, ఎన్నో విజయాలు పొందినా, ప్రతి యుద్ధానికి ముందు తాను యెహోవా యొద్ద విచారణ చేసెను అని పలుమార్లు వ్రాయబడడం వాక్యంలో చూస్తాం. ఒక సీనియర్ గ్రాడ్యుయేట్ పదవీ విరమణ చేసినప్పుడు అన్నా మీకు చాలా అనుభవం ఉంది జాబ్ చేయవచ్చు కదా! అని నేను అడిగాను. అన్న నిజమే, ఒక కార్పొరేట్ కాలేజి వాళ్ళు మంచి అఫర్ ఇచ్చారు కాని దేవుడు జాబ్ చేయడానికి అనుమతించలేదు. అందుకే 'నో' అని చెప్పాను అన్నారు. ఆ మాటలకు నేను చాలా ప్రోత్సహించబడ్డాను. ఆ అన్న ఇప్పటికి దేవుని పరిచర్యలో అద్భుతంగా వాడబడుచున్నారు. మనం చేసే నిర్ణయాలు మంచివి కావచ్చు అవి మన స్వచిత్తం అయినప్పుడు మనం కొన్ని సార్లు శ్రమలు ఎదుర్కొనవలసివస్తుంది.

**4)విశ్వాసిని పరిశుద్ధపరచడానికి:** నశించి పోవు సువర్ణము అగ్నివలన శుద్ధపరచబడుచున్నది గదా! ఈ శోధనల చేత పరీక్షకు నిలచినదై, యేసుక్రీస్తు ప్రత్యక్షమైనప్పుడు మీకు మెప్పును మహిమయు ఘనతయు కలుగుటకు కారణమగును. దాని కంటె అమూల్యమైన మీ విశ్వాసము (1 పేతురు 1:7). సువర్ణము శుద్ధిచేయ బడడానికి కొలిమిలో కాల్చబడడం మనకు తెలుసు. కొలిమి ద్వారానే అది శుద్ధీకరించబడుతుంది. విశ్వాసులైన మనల్ని శ్రమానుభవము అనే కొలిమిలో గుండా తీసుకొని పోవడం ద్వారా మనలోని పనికిరాని మలినాల్ని తీసివేసి దేవుడు శుద్ధీకరిస్తాడు.

**5)సంపూర్ణులనుగా చేయుటకు:** తన నిత్య మహిమకు క్రీస్తు నందు మిమ్మును పిలిచిన సర్వకృపానిధియగు దేవుడు కొంచెం కాలము శ్రమ పడిన పిమ్మట తానే మిమ్మును సంపూర్ణులుగా చేసి బలపరచును (1 పేతురు 5:10). ఇక్కడ శ్రమ కొంచెం కాలమే, దేవుడు ఇచ్చే మహిమ నిత్యం ఉంటుంది. ఈ శ్రమల ద్వారా మనలను సంపూర్ణులుగా చేసి బలపరచడం దేవుని ఉద్దేశం.

**6)బహుమానము, ఘనత పొందుటకు:** అమూల్యమైన మీ విశ్వాసము ఈ శోధన పరీక్షకు నిలిచినదై యేసు క్రీస్తు ప్రత్యక్షమైనప్పుడు మీకు మెప్పును, మహిమయు, ఘనతయు కలుగుటకు కారణమగును (1 పేతురు 4:7). మనం వెళుృచున్న శ్రమానుభవము మన విశ్వాస జీవితానికి పరీక్షవంటిది. గనుక మనం ఓపికతో మన కొరకు బహుమతున్నదని గ్రహించి దేవుని సహాయంతో విశ్వాస జీవితాన్ని కొనసాగించాలి.

ఈ శ్రమలు అనేవి అనేక రకాలుగా ఉండవచ్చు. అనారోగ్య సమస్యలు కావచ్చు, మానసిక ఒత్తిడి, ఆత్మీయ జీవితంలో నిత్యం ఎదుర్కొనే పోరాటాలు కావచ్చు. నేను తరచు మన పరిచర్యలో ఒక ఆత్మీయ నాయకుడ్ని కలుస్తుంటాను. ఒక రోజు నేను తనను కలిసినప్పుడు తను కీళ్ళ నొప్పుల వల్ల చాలా బాధపడుచున్నారని, ఆ సమస్య చాలా తీవ్రంగా ఉందని నేను గమనించాను. దాని విషయమై నేను అడిగినప్పుడు ఆయన ఇలా అన్నారు "ఇవన్నీ ఎంత కాలం, కొంచెం కాలమేగా, శరీరంతో ఉన్నంత కాలమేగా ఈ శ్రమ. నేను ఒక రోజు ప్రభువుని మహిమలో కలుసుకున్నప్పుడు ఇవన్ని ఉండవుగా". ఈ శారీరక శ్రమ చాలా కాలంగా అన్నను బాధిస్తున్నట్లు నాకు తెలుసు. కాని ఆ పరిస్థితిలో కూడా తను చెప్పిన నిరీక్షణతో కూడిన మాటలు నన్ను చాలా ప్రోత్సాహపరిచాయి.

మన జీవితంలో శ్రమానుభవంలో గుండా వెళ్తున్నప్పుడు, మన సొంత శక్తితో, జ్ఞానంతో మనకు తెలిసిన పద్ధతులు, ప్రయత్నాలతో వ్యక్తుల సహాయంతో బయటకు రావాడానికి ప్రయత్నిస్తాము. కొన్ని సార్లు సత్వరమార్గం కోసం ప్రయత్నిస్తాం. ఇది మానవ ధోరణి అయితే ఓపికతో మనం ఎదుర్కొనే శ్రమలలో దేవుని చిత్తాన్ని, ఉద్దేశాల్ని తెలుసుకొని ప్రార్థనాపూర్వకంగా దేవుని సహాయంతో ఆయనపై ఆధారపడి ముందుకు కొనసాగినప్పుడు, ఈ శ్రమలలో నుండి దేవుడు మనల్ని బయటకు తీసుకొస్తాడు. అన్నీ పరిస్థితుల్లో ఆయన మనల్ని కాపాడి, భద్రపరచి, నడిపిస్తాడు. ఎందుకంటే "మన ప్రభువైన యేసు క్రీస్తు దినమందు మీరు నిరపరాధులై యుండునట్లు అంతము వరకు ఆయన మిమ్మును స్థిరపరచును. మన ప్రభువైన యేసు క్రీస్తు అను తన కుమారుని సహవాసమునకు మిమ్మును పిలిచిన దేవుడు నమ్మదగినవాడు" (1 కొరింథీ 1:9).

**-సహో. ఆనంద్**

– సహో. యన్. మోహన్,
స్టాఫ్, కరీంనగర్.




# దేవుని సార్వభౌమత్వము

## I. దేవుని సార్వభౌమత్వము

**ఎ. ఉపోద్ఘాతం:** స్రావణీ అక్క 10 రోజులుగా 1:3లో సునీత చెల్లిని కలవడానికి ఫోన్‌లో ఎంత ప్రయత్నించిన ఫోన్ లిఫ్ట్ చేయడం లేదు. అక్క చొరవ చూపి వెతుక్కుంటూ చెల్లి రూమ్‌కి వెళ్ళి పలకరిస్తూ "బాగున్నావా సునీత" అని అడిగింది. గది అంతా మౌనం ఆవరించింది. సునీత చెల్లి కళ్ళలో నుండి కన్నీరు కారుతున్నాయి. నోరు మెదపడంలేదు. అక్క గమనించి దగ్గరకు వెళ్ళి, భుజం తట్టి ఆశ్చర్యంగా అడిగింది ఏమైందని. కాసేపటికి గొంతు సవరించుకొని కళ్ళు తుడుచుకుంది. బాధను దిగమ్రింగుతూ "దేవుడు ఎందుకు నాకు అన్యాయం చేసాడు? చంపడానికి మా నాన్నే దొరికాడా దేవునికి?" అంటూ స్రావణి అక్కను పట్టుకొని బోరున ఏడవడం ప్రారంభించింది.

జీవితాన్ని సవాలు చేసే ఇలాంటి సమస్యలు, ప్రశ్నలు ఎన్నో మరేన్నో మన ప్రయాణంలో. వాటిని అర్థం చేసుకోవడానికి 'దేవుని సార్వభౌమత్వం' అనే బైబిల్ బోధను నేర్చుకుందాం రండి. 'దేవుని సార్వభౌమత్వం' అర్థం చేసుకునే ముందు మనం ఎంత చిన్నవారమో (పరిమితులు) కూడా గ్రహించాలి. 'దేవుని సార్వభౌమత్వం' ఒక మర్మం.

**బి. నిర్వచనం:** "సృష్టి, ప్రత్యక్షత, విమోచన మరియు అంతిమ తీర్పులో దేవుని సర్వాధికారంను ఒప్పుకొనుట"

**సి. అర్థం:** అత్యున్నత అధికారం, శక్తి కలిగి ఉండడం.

**డి. బైబిల్ ఆధారం:** భారత దేశ రాజ్యాంగ పీఠికలో భారత దేశము 'సార్వభౌమత్వ' అనే పదాన్ని గమనిస్తాము. అయితే దాని అర్థం భారత దేశము సార్వభౌమత్వ దేశం రాజకీయ, భౌగాళిక సరిహద్దుల మధ్యలోనే. కాని బైబిల్‌లో దేవుడు సార్వభౌముడు అంటే రాజకీయ, భౌగోళిక, కాలానికి అతీతమైన అధికారం కలిగి ఉండడం.

దేవుడు 'YAHWEH' పదంతో పరిచయం చేసుకున్నాడు. అది ఆయన పేరు కాదు ఆయన స్వభావం. దేవుడిని 'YAHWEH' గా ఉచ్ఛరించడాన్ని ప్రజలు భయపడి ప్రత్యామ్నాయ పదం 'ADONAI' ను భయంతో కూడిన గౌరవంతోనే వాడారు. ఈ రెండు కూడా హీబ్రూ పదాలు. నూతన నిబంధనలోని గ్రీకులో 'KURIES' అని వాడారు. ఇంగ్లీష్ అనువాదంలో ఈ రెండిటికి 'ప్రభువు' అని వాడారు (కీర్తన 8:1, 1 తిమోతి 6:15).

## II. విభిన్న అభిప్రాయాలు

**ఎ. హిందూమతం:** 'బ్రహ్మ రాత' లేక 'తల రాత'. అది జరిగిన అది ముందుగానే బ్రహ్మ ఇలా జరగాలని వ్రాసాడు కాకపోతే ఈ విధంగా జరిగింది. దానిని మనుష్యులు ఎవరు మార్చలేరు. అది కీడు అయినా మేలు అయినా. ఒక వ్యక్తి దొంగగా మారడు కాని రాత అలాగే ఉందేమో, ఒక విద్యార్థి పరీక్షలో ఫైయిల్ అయితే వాని రాత అంతేనేమో, ఒక వ్యక్తి చాలా వేగంగా వెళ్ళి రోడ్ ప్రమాదంలో చనిపోతే వాని రాత అంతే అంటారు గాని మానవుని బాధ్యత తృణీకరించబడింది.

**బి. ఇస్లామ్:** 'ఇన్‌షా అల్లా' గా చెబుతారు. ఏం జరిగినా అంతా 'అల్లా' ఇష్టం మన చేతుల్లో ఏమి లేదు. ఇక్కడ కూడ బ్రహ్మ రాతనే దాదాపుగా అనుసరిస్తుంది.

**సి. క్రైస్తవులలో అనేకులు:** చాలా సుపరిచితమైన పాట " ఎన్ని తలచినా ఏది జరిగినా జరిగేది నీ చిత్తమే ప్రభువా" ఈ పాట కూడ పై రెండు విధానాలను అనుసరించేదిగా

ఉంది. పై మూడు ఒకే విధానాన్ని అనుసరించాయి గాని బైబిల్ ఏం చెబుతుంది?

దేవుడు తన స్వరూపమందు తన పోలిక చొప్పున మానవుని సృష్టించాడు. దేవుడు సంపూర్ణముగా స్వేచ్ఛగలవాడు. మానవుని స్వేచ్ఛాజీవిగా మరియు బాధ్యత గలవానిగా సృష్టించాడు. పైన చెప్పిన విధంగా మానవుని స్వేచ్ఛకు బాధ్యతకు ఇక్కడ కూడ ప్రాధాన్యత లేదు.

ఇలాగైతే దేవుని నీతి న్యాయాలు ఏమవుతాయి?

## III. సార్వభౌముని లక్షణాలు

దేవుడు సార్వభౌముడుగా ఉండి విశ్వాన్ని పాలించాలంటే ఆయనకు తప్పకుండా సంపూర్ణ/సమస్త జ్ఞానం, సమస్త శక్తి మరియు సంపూర్ణ స్వేచ్ఛ ఉండాలి అంటారు ఎ.డబ్లు.టౌజర్.

**1.సంపూర్ణ జ్ఞానం:**విశ్వాన్ని ఆయనే సృష్టించాడు కాబట్టి ఆయనకు సంపూర్ణ జ్ఞానం ఉంటుంది. విశ్వంలో ఏముందో తెలియకుండ సృష్టిని పాలించడం సాధ్యం కాదు. ఆయన దృష్టికి కనబడనిది ఏది లేదు. ఆయన కన్నులకు సమస్తము స్పష్టంగా ఉంది (హెబ్రీ 4:13, కీర్తన 139:1-4).

**2.సంపూర్ణ శక్తి:**దేవునికి సమస్తము తెలిసినా చేయడానికి శక్తి లేకపోతే ఆయన ప్రణాళిక చేయడం, కార్యరూపం దాల్చడం సాధ్యం కాదు. కాని దేవుడు ఎవరిపై ఆధారపడేవాడు కాదు. అందుకే యెహోవాకు అసాధ్యమైనది ఏమైనా ఉన్నదా! ఏది కూడా లేనే లేదు (అ.కా 18:14).

**3.సంపూర్ణ స్వేచ్ఛా:**దేవునికి జ్ఞానం, శక్తి ఉన్నా ఒక పని చేయడానికి స్వేచ్ఛా/స్వాతంత్ర్యం లేకపోతే విశ్వాన్ని పరిపాలించలేడు మరియు సార్వభౌముడుగా ఉండలేడు. ఆయన ఒక పని చేయడానికి ఎవరి అనుమతి తీసుకోవాల్సిన అవసరంలేదు. అందుకే "నేను ఎవరిని కనికరించుదునో వారిని కనికరించుదును ఎవని ఎడల జాలిపడుదునో వాని ఎడల జాలిపడుదును" (నిర్గమ 33:19, మలాకీ 1:2-3). అయితే దేవుని సార్వభౌమత్వంలో సంపూర్ణ పరిశుద్ధత ఇమిడి ఉన్నాయి (ద్వితీ 32:4, దాని 4:37).

## IV. నాల్గవ కోణం

వేదాంత శాస్త్రంలో దేవుని సారభౌమత్వాన్ని మూడు రకాలుగా విభజిస్తారు.

**ఎ.మరుగైన దేవుని చిత్తం (Decretive will):**దేవుడు అనంతుడు, ఆయన జ్ఞానం, కార్యాలు, ఉద్దేశాలు అనంతమైనవి. పరిమితులు కలిగిన మనం అర్థం చేసుకోవడం సాధ్యం కాదు. కాని దేవునికి తెలియకుండ, ఉద్దేశం లేకుండా ఏది జరుగదు. కొన్ని విషయాలు ఆలస్యంగా అర్థమవుతాయి. మరికొన్ని అసలే అర్థం కాకపోవచ్చు (ద్వితీయో 29:29).

**బి.బయలుపరచబడిన దేవుని చిత్తం (Perceptive/ Revealed will):**దేవుని సార్వభౌమ చిత్తం మరుగైనదై మనకు అవసరమైనది రకరకాలుగా బయలుపరచాడు. లేఖనాలు (నిర్గమ 20:17, ద్వితీయో 4:6), మనస్సాక్షి (రోమా 2:15). కావున మనం పాపం చేసినప్పుడు తప్పించుకోలేము. అయితే అనుసరించాలన్నా లేక తృణీకరించాలన్నా ఎంపిక మన చేతుల్లోనే ఉంది.

ఉదా:సంసోను వేశ్యాసాగత్యం చేసాడు. అతనికి వేశ్యాసాంగత్యం చెయ్యకూడదనే విషయం ముందే తెలుసు.అయితే ప్రతి ఎంపికకు తగిన విధంగా ఫలితాలు ఉంటాయి.

**సి.సంకల్పం(Will of disposition):**ఇది దేవుని వైఖరిని తెలియజేస్తుంది. ఆయనకు ఏది సంతోషాన్ని కలిగిస్తుంది, ఏది కలిగించదు, ఏమి జరగాలని కోరుతున్నాడు, ఏది జరుగకూడదని కోరుచున్నాడో తెలుసు. దుర్మార్గుడు తన దుర్మార్గతను బట్టి మరణమవ్వడం దేవునికి సంతోషం కాదు కాని దుర్మార్గుడు మరణమవుతున్నాడు (యెహెజ్కే 33:11, 18:32). అందరు అంతట మారుమనస్సు పొందాలి కాని అందరు మారుమనస్సు పొందడం లేదు (2 పేతురు 3:9)

## V. దేవుని సార్వభౌమాధికారం తన క్రియలలో

**1.దేవుని సర్వాధికారం సృష్టిపైన:** దేవుడు శూన్యములో నుండి సమస్తమును సృష్టించాడు ఆ.కా 1:1-3, అ.పొ 14:15, 17:24, ప్రకటన 4:11). సమస్తమును తన మహిమ కొరకే సృష్టించాడు (యెష 43:7-21, ప్రకటన 4:11). సమస్తమును తానే పోషిస్తూ నడిపిస్తున్నాడు (అ.పొ 14:17, కీర్తన 104:14)

తప్పుడు అవగాహనలు

**1.బిగ్ బ్యాంగ్ సిద్ధాంతం:**సృష్టి ఉనికి కలిగి ఉంది కాని కర్త లేదు

**2.డిజైన్:**సృష్టి చేయబడింది కాని దేవుడు వదిలేసాడు

**3.పాంథిజం:**సృష్టి. దైవం ఒక్కటే. వేరు వేరు కాదు.

**2.దేవుని సార్వభౌమాధికారం దేవుని ప్రత్యక్షతలో:**మానవుడు అవధులు మరియు పాప స్వభావంతో, అనంతుడైన పరిశుద్ధుడైన దేవుని తెలుసుకోవడం సాధ్యం కాదు. అందుకే దేవుడు తానే అనేక రకాలుగా ప్రత్యక్షపరచుకున్నాడు.

సృష్టి – రోమా 1:20, కీర్తన 19:1-4
మనసాక్షి– రోమా 2:15
ప్రవక్తలు – హెబ్రీ 1:1
కలలు మరియు దర్శనాలు – అ.పొ 9:10
దూతలు – నిర్గమ 3:2, న్యాయా 13:3
మండుచున్న పొద – నిర్గమ 3:2
లేఖనాలు – లూకా 24:27
క్రీస్తులో – హెబ్రీ 1:2

ఆయన ప్రత్యక్షత కేవలం ఇశ్రాయేలీయులకే కాదు గాని అన్యులకు కూడ ప్రత్యక్ష పరచుకున్నాడు. ఐగుప్తు రాజు (ఆ.కా 12:17), గెరారు రాజైన అబీమెలెకు (ఆ.కా 20:3), సిరియావాడైన లాబాను (ఆ.కా 31:24).

**3.దేవుని సార్వభౌమాధికారం విమోచనలో:**మానవుడు స్వభావ సిద్ధంగా మరియు క్రియలలోను పాపి. పాపం చేయువాడు పాపానికి దాసుడు (యోహా 8:34, 2 తిమో 2:26). కేవలం ప్రభువైన యేసుక్రీస్తు పవిత్రమైన రక్తం ద్వారా మాత్రమే విమోచించారు (ఎఫెసీ 1:7). కాబట్టి ఆకాశం క్రింద, భూమిపై ఇవ్వబడిన మరే నామములో రక్షణ లేదు గాని, కేవలం యేసు నామములోనే (అ.పొ 4:12). తండ్రి విమోచన ప్రణాళిక జగత్తు పునాది వేయబడకముందే సిద్ధం చేసారు (ఎఫెసీ 1:3-6). కాలము పరిపూర్ణమైనప్పుడు తన కుమారుని సిలువ త్యాగం ద్వారా విమోచనను సిద్ధం చేసారు (గలతీ 4:4, ఎఫెసీ 1:7-12). ఇప్పుడైతే ఆత్మ దేవుడు మనకు ఆ విమోచనను ఆపాదిస్తున్నాడు (ఎఫెసీ 1:13-14). చివరగా ఒక రోజు సంపూర్ణంగా విమోచించబోతున్నాడు (రోమా 8:23, ఫిలిప్పీ 3:20-21). దేవుడు కేవలం ఇశ్రాయేలీయులకే కాదు అన్యులకు, నీనెవె పట్టణానికి యోనాను, నహూమును పంపాడు.

అయితే సంఘ చరిత్రలో "ప్రిడిస్టినేషన్ (ముందస్తు నిర్ధారణ)" మరియు "దేవుని ఎంపిక" పై భిన్న వాదనలు ఉన్నాయి.

**ఎ.కాల్వినిజం(క్యాట్స్ గ్రిప్):**జాన్ కాల్విన్ బోధను అనుసరించేవారిని కాల్వినిస్టులు అంటారు. కాల్విన్ 16వ శతాబ్దంలో జీవించాడు. ప్రొటెస్టెంట్‌లలో ప్రధానమైన గుంపు. కాల్విన్ బోధనలో ఐదు విషయాలు నమ్ముతారు.

## TULIP

1. Total deparavity
2. Unconditional election
3. Limited atonement
4. Irresistable grace
5. Preseverance of saints

అందులో పూర్తిగా దేవుని సార్వభౌమత్వానికి ప్రాధాన్యత ఇవ్వబడింది. దీనిని 'క్యాట్స్ గ్రిప్' గా వర్ణిస్తారు. తల్లి పిల్లి పిల్లలను కనిన తరువాత వాటిని అనేక స్థలాలకు మార్చేటప్పుడు నోటితో పిల్లలను మోస్తుంది. ఎక్కడికి వెళ్ళాలి అనేది తల్లి ఇష్టమే/నిర్ణయమే గాని పిల్లికూన ఎంపిక కాదు. అలాగే ఎవరు విమోచింపబడాలనేది పూర్తిగా దేవుని ఎంపిక గాని మానవునిది కాదు. ఇక్కడ మానవుని ఎంపిక, స్వేచ్ఛ పూర్తిగా నిర్లక్ష్యం చేయబడ్డాయి ( మత్త 11:25-26, లూకా 4:25-27, 8:10, యోహాను 6:37-39).

**బి.అర్మేనియనిజం(మంకీస్ గ్రిప్):**జాకబ్ అర్మేనియన్ బోధను అనుకరించి అర్మేనియన్ సిద్ధాంతం వచ్చింది. అర్మేనియం తూర్పు టర్కీలో భాగం. కాల్వినిజంకు ఇది పూర్తిగా భిన్నమైనది. దీనిని 'మంకీస్ గ్రిప్' గా వర్ణించారు. కోతి పిల్లలను కనిన తరువాత, ప్రయాణంలో మరియు చెట్లు ఎక్కుతున్నప్పుడు పిల్ల కోతి సరిగా పట్టుకొనకపోయినా, మధ్యలో వదిలేసినా అపాయం వస్తే పిల్ల కోతికే గాని తల్లి కోతి బాధ్యత కాదు. అదే విధంగా రక్షణ కార్యం అందరికి. విశ్వసించాలా, తృణీకరించాలా అనేది పూర్తిగా మానవుని ఎంపికే కాని దేవుని ఏర్పాటు కాదు. ఇక్కడ మానవుని స్వేచ్ఛకు/బాధ్యతకు అధిక ప్రాధాన్యత ఇవ్వబడింది. కాని దేవుని చిత్తమును పూర్తిగా నిర్లక్ష్యం చేయబడింది (2 పేతురు 3:9, 1 యోహాను 2:2, తీతు 2:11, హెబ్రీ 6:4-6).

**సి.సంస్కరించబడిన సిద్ధాంతం(రిఫార్మ్‌డ్ వ్యూ):** విమోచనలో దేవుడు సార్వభౌముడు. ఆయన ఏర్పాటు ఉంది (రోమా 8:28-30). మానవునికి దేవుడు ఇచ్చిన స్వేచ్ఛను బట్టి చేసే నిర్ణయానికి ఎంతో ప్రాధాన్యత ఉంది (రోమా 1:18-32). దేవుని యొక్క ఏర్పాటు అనేది ఆయన యొక్క అనంతమైన భవిష్యత్ జ్ఞానంపై ఆధారపడింది.

అనేకులకు సువార్త ప్రకటింపబడినప్పటికి ఏర్పాటులో ఉన్నవారే ప్రతిస్పందిస్తారు. వారే ఎందుకు ఏర్పాటులో ఉన్నారంటే ఇప్పుడు మనము సువార్తకు ఏవిధంగా ప్రతిస్పందిస్తాము అనేది దేవునికి భూమి పునాదులు వేయకమునుపే తెలుసు (రోమా 8:29). అయితే మనకు ముందుగా తెలియదు కాబట్టి అందరికి సువార్త ప్రకటించాలి.

**4.దేవుని సార్వభౌమాధికారం అంతిమ తీర్పులో:** దేవుడు తీర్పు దినాన్ని ఏర్పాటు చేసాడు (అ.పొ 17:3), ప్రతి మనుష్యుడు దేవునికి లెక్క అప్పగించాలి (రోమా 14:12). దేవుడు వ్యకులను మాత్రమే కాదు దేశములను/జాతికి తీర్పు తీరుస్తాడు (యోవేలు 3:12, కీర్తన 110:6). ఎవరు కూడ ఆయన తీర్పును తప్పించుకోలేరు (యోహాను 5:30, ప్రసంగి 12:14). అయితే దేవుడు తన నీతి, న్యాయములను బట్టియే పక్షపాతము లేకుండా తీర్పు తీర్చును. చరిత్రలో దేవుడు కేవలం ఇశ్రాయేలీయులకే కాదు గాని అన్య జనాంగాలకు కూడ తీర్పు తీర్చాడు. దమస్కు (అమోసు 1:3), గాజా (అమోసు 1:6), తూరు (అమోసు 1:9) ఎదోము (అమోసు 1:11), అమ్మోనీయులు (అమోసు 1:13) మరియు మోయాబు (అమోసు 2:1). తీర్పులో విశ్వాసులు క్రీస్తు న్యాయపీఠం ఎదుట, అవిశ్వాసులు దవళ సింహాసనం ఎదుట నిలువవలసిందే (2 కొరింథీ 5:10, ప్రకటన 20:11-12).

## VI. ఇంప్లీకేషన్స్ (సూత్రపాయంగా):

1.దేవుని సంపూర్ణంగా నమ్మాలి-ఆయన చేతిలోనే మనకు భద్రత ఉంది (యోహాను 10:28).

2.దేవునికి భయపడి దుష్టత్వానికి దూరంగా ఉండాలి (హెబ్రీ 10:31, యోబు 1:1).

3.అందరికి సువార్త అందించాలి-ఏర్పాటులో ఉన్నది ఏవరో మనకు తెలియదు.

4.అన్ని పరిస్థితుల్లో ప్రభువుకు లోబడుదాం-నీతి, న్యాయములతో పరిపాలించేది ఆయనే.

5.సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరించాలి-దేవుడు శ్రద్ధ కలిగి ఉన్నాడు.

## VII.ముగింపు:

కాసేపటికి శ్రావణి అక్క, సునీత కళ్ళల్లోకి చూస్తూ చెల్లి కన్నీళ్ళను చేత్తో తుడుస్తూ, నోరు తెరిచి "సునీత" అని మృదువుగా పిలిచి-దేవుడు తండ్రి లేనివారికి తండ్రిగా, విధవరాండ్రకు న్యాయకర్తగా ఉన్నాడు (కీర్తన 68:5). దేవుడు నీకు అన్యాయం చేయడు. అయితే ఈ విధంగా హృదయానికి గాయాలయిన వారు మన చుట్టూ అనేకులున్నారు. వారిని ఆదరించడానికి కొన్ని సార్లు ముందు మనలను ఆ అనుభవంలోకి తీసుకొస్తాడు. అయినా ప్రభువు సర్వకాలం విడిచిపెట్టడు కాని తన కృపా సమృద్ధిని బట్టి ఆదరిస్తాడు (విలాప 3:31) అని చెప్పగానే సునీత హృదయం తెప్పరిల్లినట్లయింది. ఇద్దరు కలిసి ప్రార్థించి, తనతో పాటు స్కూటిపై సునీతను ఇంటికి తీసుకు వెళ్ళి, భోజనం చేస్తూ దేవుని సార్వభౌమాధికారం గూర్చి చెప్పింది. దేవుడు సహవాసంలో అక్క, అన్న వాళ్ళ కుటుంబాల ద్వారా తండ్రి లేని లోటు తీర్చబడడం చూసి దేవుడు ఎంతైన నమ్మదగిన వాడని (విలాప 3:23) అర్థం చేసుకోవడానికి చాల సమయం పట్టింది.




**An expression of Mr. Deevantha, Nalgonda**

## TRICON 2020

| | |
|---|---|
| Venue | Spacious |
| Tasks | Laborious |
| Weather | Glorious |
| Meetings | Meritorious |
| Singing | Melodious |
| Devotions | Devotious |
| Expositions | Cautious |
| Plenaries | Judicious |
| Seminars | Various |
| Volunteers | Courageous |
| Delegates | Curious |
| Kids | Hilarious |
| Food | Delicious |
| Satan | Vicious |
| Nothing | Injurious |
| Because Prayers | Victorious |
| Penultimately TRICON | Precious than Previous |

**Our God is Gracious ultimately...**




# సాక్ష్యం

-సహో. మధు, గ్రాడ్యుయేట్ హెల్పర్, హైదరాబాద్

నా పేరు మధుబాబు. మాది పశ్చిమ గోదావారి జిల్లా నిడదవోలు దగ్గర తాడిమళ్ళ అనే గ్రామం. అమ్మ, నాన్న, తమ్ముడు, అన్నయ్య, నేను కలసి హైందవ పండుగలు చేయడం, దేవాలయానికి వెళ్ళడం, హైందవ ఆచారాలను ఆచరించడం చేసేవాళ్ళం. నాకు చిన్నప్పటి నుండి శ్వాస సంబంధమైన సమస్య, కారణము లేకుండా బరువు తగ్గడం వలన చాలా బలహీనముగా ఉండేవాడిని. నేను రెండవ తరగతి చదివేటప్పుడు వైద్యులు నాకు డయాబెటిస్ ఉన్నదని చెప్పడం వలన మా కుటుంబ సభ్యులు చాలా విచారిస్తుండేవారు. అదే సమయంలో మా గ్రామానికి క్రొత్తగా ఒక క్రైస్తవ సేవకుల కుటుంబం రావడం, మాకు యేసు క్రీస్తును పరిచయం చేయడం, ప్రార్థించడం జరిగింది. ప్రతి దినం మా అమ్మ గారు నా గురించి ప్రార్థన చేయడం, దేవుని సన్నిధికి వెళ్ళడం చేస్తూవుండేది. నేను స్వస్థపడితే నన్ను దేవుని సేవకు ఇస్తాను అని దేవుని వద్ద తీర్మానించుకొంది. తరువాత దేవుడు నన్ను దర్శించడం, నాకు సంపూర్ణ స్వస్థత అనుగ్రహించడం ద్వారా మేము దేవునిలో ఎదగడం ప్రారంభమయ్యింది. కాని మా నాన్న గారు మాత్రం విగ్రహారాధన చేయడం మానలేదు. కొన్ని దినాల తరువాత నాకు తిరిగి ఊపిరితిత్తుల సమస్య రావడం దేవుడు నన్ను మరల దర్శించడం నేను స్వస్థత పొందడం ద్వారా మా కుటుంబం అంతా దేవునికి దగ్గర అయ్యింది. నేను డిగ్రీకి వచ్చేవరకు ఒక నామకార్థ క్రైస్తవునిగా పెరిగాను. భీమవరంలో నేను డిగ్రీ రెండవ సంవత్సరము చదివేటప్పుడు నా స్నేహితుడైన ఒక ఇ.యు విద్యార్థి జీవితం నన్ను చాలా ప్రభావితం చేసింది. తన ద్వారా ఇ.యు పరిచర్య నాకు పరిచయమై రక్షణ విషయంలో అనుభవపూర్వకంగా తెలిసికొని ఆత్మీయంగా ఎదగడానికి వీలయ్యింది. కమిటీ మెంబరుగా ఉన్నప్పుడు భీమవరం గ్రాడ్యుయేట్ల, విద్యార్థుల యొక్క జీవన శైలి వారి సహవాసం క్రీస్తు ప్రేమకు నన్ను దగ్గర చేసింది. నా జీవితంలో మధురమైన జ్ఞాపకంగా మిగిలిపోయింది.

నేను యం.సి.ఎ లో చేరాను. స్టేట్ మిషన్స్ డిపార్ట్మెంట్ లో స్టూడెంట్ మెంబర్‌గా ఉండడం ద్వారా మిషన్స్ పై భారం దేవుడు అనుగ్రహించాడు. యన్.యం.టి.సి, యస్.యం.టి.సి లలో దేవుడు తన పని కొరకు పిలుస్తూ నాతో మాట్లాడుతున్నప్పుడు పరిస్థితుల దృష్టా విధేయత చూపలేక పోయేవాడ్ని. ఒక గ్రాడ్యుయేటుగా ఉద్యోగం చేసుకుంటూ పరిచర్యలో పాల్గొనాలని అనుకొనేవాడ్ని. భవిష్యత్తులో అవకాశాన్ని బట్టి వెళ్దామనుకొనేవాడ్ని కాని లూకా 9:62 నాగటి మీద చెయ్యి వేసి వెనుక తట్టు చూచు వాడెవడును దేవుని రాజ్యమునకు పాత్రుడు కాడు అని దేవుడు నన్ను హెచ్చరించడం జరిగింది.

నా జీవితంలో బాల్యం నుండి కూడా నా ఎడల ఒక ప్రత్యేకమైన ప్రణాళిక, కాపుదల దేవుడు అనుగ్రహించాడు. నేను జన్మించిన మూడవ వారంలో మా ఊరిలో జరిగిన అగ్ని ప్రమాదంలో నేను కాలిపోయి మరణించేవాడ్ని కాని దేవుడు నన్ను కాపాడాడు. నేను అనారోగ్యంతో ఉన్నప్పుడు నన్ను స్వస్థపరచిన ఆయన కృపను నేను మరువలేను. అదే సమయంలో .25 మరియు 1 మార్కుల తేడాతో ఉద్యోగానికి ఎంపిక కాకపోవడం “నాకు వేరుగా ఉండి నీవేమి చేయలేవు” అన్న దేవుని హెచ్చరిక తిరిగి నన్ను హెచ్చరించడం జరిగింది. ఇలాంటి పరిస్థితుల్లో స్టాఫ్ మరియు గ్రాడ్యుయేట్లు ప్రోత్సహించి బలపరిచారు. వారి యొక్క ప్రోత్సాహంతో ఉపవాసం ఉండి దేవుని ఎదుట పట్టుదలతో ప్రార్థించినప్పుడు “నీవు నా దాసుడవనియు నేను ఉపేక్షింపక ఏర్పరచుకొంటిననియు నేను నీతో చెప్పియున్నాను. నీకు తోడై యున్నాను (యెషయా 41:9) అనే వాక్యం ద్వారా దేవుడు నాతో స్పష్టంగా మాట్లాడాడు. తరువాత నేను యు.ఇ.యస్.ఐ-ఏపి, యు.ఇ.యస్.ఐ-టి.యస్ లో విద్యార్థుల మధ్య పనిచేయడానికి దరఖాస్తు చేసాను. అక్టోబరు 1న తెలంగాణ రాష్ట్రంలో గ్రాడ్యుయేట్ హెల్పరుగా నార్త్ జోన్ (హైదరాబాద్) లో చేరాను. గత ఐదు నెలలుగా విద్యార్థుల మధ్య పనిచేయడానికి నన్ను బలపరచిన దేవుని స్తుతిస్తున్నాను. సికింద్రాబాద్ మరియు బిట్స్ పిలానీ లాంటి కళాశాల ప్రాంగణాలలో విద్యార్థుల మధ్య పరిచర్య ద్వారా సవాలు చేయబడ్డాను. ఉన్నతమైన దేవుడు విలువైన, వెలకట్టలేని తన పని కోసం విలువ లేని నన్ను ఎన్నుకోవడం గొప్ప భాగ్యంగా ఎంచుకుంటూ... దేవుని సేవలో మీ జతపనివాడు.



– కథానిక

# పరీక్షలు

–సహోదరి. శ్యామాలా కృపారావు, ఎ.జి.జోన్.

అవినాష్ చాలా క్లవర్ స్టూడెంట్. వ్యక్తిగతంగా కూడా ఎంతో మంచివాడు. వర్ధమాన్ ఇంజనీరింగ్ కళాశాలలో సెకండియర్ చదుతువున్నాడు. తను ఇంజనీరింగ్‌లో చేరకముందు తన స్నేహితుడి ఆహ్వానం మేరకు ఒక ఇవాంజెలిస్టిక్ క్యాంప్‌కు వెళ్ళాడు. అది అవినాష్ పట్ల దేవుని సంకల్పమేమో అక్కడ తన పాపాలు ఒప్పుకొని తన జీవితంలోనికి యేసుక్రీస్తును స్వంత రక్షకునిగా అంగీకరించాడు. ఒకటి రెండు బైబిల్ స్టడీస్‌కు తప్ప ఇంక దేనికి హాజరుకాలేదు. కాని సురేష్ అన్న వచ్చి అప్పుడప్పుడూ ఫాలోఅప్ చేస్తూంటాడు. అన్న అంటే చాలా ఇష్టం అవినాష్‌కి. స్వంత అన్నలాగానో, స్నేహితుడు లాగానో ఎంతో ప్రేమగా, బాధ్యతగా ఉంటాడు. చాలా విషయాలు తనతో చర్చిస్తాడు. క్వయిట్ టైం తప్పక చేసుకోవాలని హెచ్చరిస్తుంటాడు. ఎలా చేసుకోవాలో వివరించాడు కూడా. కాని తనకు నచ్చిన, వచ్చిన విధంగానే బైబిల్ చదవడం అలవాటు చేసుకున్నాడు అవినాష్.

ఉన్నట్టుండి అవినాష్ జీవితంలో పెద్ద మార్పు వచ్చింది. ఆ అమ్మాయికి తెలియకుండానే ఆ అమ్మాయిని గమనించడం మొదలుపెట్టాడు. మొదట కాస్త సరదగానే అనిపించింది. రాను రాను ఆమెని చూడకుండా ఉండలేకపోతున్నాడు. తను కన్పించకపోతే పిచ్చిపట్టినట్లు అనిపిస్తూవుంటుంది. ఆమె పేరు కూడా ఆమె లాగా అందంగా ఉందనుకుంటూవుంటాడు అనేకసార్లు. తాను లేకపోతే జీవితమే వేస్ట్ అన్న ఫీలింగ్... తనని నా కోసమే సృష్టించాడేమో దేవుడు కాకపోతే ఆమెపై ఎందుకంత ప్రేమ అభిమానం అనుకున్నాడు.

సెల్‌ఫోను ఇంతకు ముందు స్టడీస్ కోసమే వాడేవాడు. ఇప్పుడైతే ప్రేమకు సంబంధించిన కథలు, సినిమాలు చూడడం మొదలు పెట్టి ఇలా ప్రేమించడం ఎంత బావుంది అనుకుంటున్నాడు. రోజురోజుకి లోకమంతా అందంగా కనిపిస్తూవుంది. క్యాంపస్‌లోని ప్రతి చెట్టు, వీచే గాలి అన్ని ప్రేమను వల్లిస్తున్నట్లు అన్పిస్తున్నాయి అవినాష్‌కి.

ఏరోజయినా తన ప్రేమను గుర్తించక పోతుందా? అనే నిరీక్షణ. తన నిరీక్షణ విషయంలో తన దృక్పథం మారిన సంగతి కూడా గుర్తించలేక పోతున్నాడు. ఈ మధ్య ఆకలి, దప్పిక కూడా ఎప్పుడో గాని గుర్తుకురావడం లేదు.

ఎండాకాలం, వానాకాలం, శీతాకాలం లాగానే పరీక్షలకాలం వచ్చేసింది. పరీక్షలు దగ్గర పడ్డాయి. కాని చదవాలి అన్న ధ్యాస పూర్తిగా పోయింది. క్యాంపస్ అంతా అక్కడక్కడ చెట్ల క్రింద, గార్డెన్‌లో, సిమెంట్ బెంచీల మీదా కూర్చొని సీరియస్‌గా, సిన్సియర్‌గా చదువుతున్న వారు కొందరైతే పరీక్షలతో మాకేంటి పని అన్నట్లుగా కొంతమంది కబుర్లు చెప్పుకొంటున్నారు. ఇంకొంత మంది సెల్‌ఫోన్‌తో బిజీగా ఉన్నారు. క్యాంపస్‌లోని స్టూడెంట్స్ సెల్‌ఫోన్ వాడడం నిషేధం అయినా తెలియకుండా తెచ్చుకోవడం అందరికి అలవాటే. ఇది ఓపెన్ సీక్రెట్. వాళ్ళందరినీ చూస్తూంటే తను ఏ కోవకు చెందినవాడో తల్చుకుంటే ఒళ్ళు ఒక్కసారిగా జల్దరించింది. అలా చూస్తూ నడుస్తున్న అవినాష్‌కు ఒకచోట తన కాళ్ళు, కళ్ళు ఆగిపోయాయి. ఆమె ఒక చెట్టు కింద కూర్చొని తల ఎత్తకుండా చదువుతూ ఉంది. గుండె వేగంగా కొట్టుకుంటూ వుంది అవినాష్‌కి. గుండె చప్పుడుకో లేక అడుగుల చప్పుడుకో గానీ ఆమె ఒకసారి తల ఎత్తి చూసి మళ్ళీ చాలా మాములుగా చదువులో నిమగ్నమయింది. తలకొట్టేసినట్లయింది అవినాష్‌కి. ఎంతగా ప్రేమిస్తున్నాడు, తన ప్రేమను గుర్తించకపోగా ఎంత నిర్లక్ష్యం? తను కట్టుకున్న కలల సౌధం కళ్ళముందే కూలింది. విలవిలలాడి పోయాడు.తన మీద తనకే కోపం వచ్చింది... అలా రెండు రోజులు గడిచిపోయాయి.

సురేష్ అన్న... దేవుడే అన్నని తన దగ్గరకి పంపించినట్లనిపించింది అవినాష్‌కి. తప్పు చేశానన్న భావం మనస్సు తొలిచేస్తుండగా కళ్ళనిండుగా నీళ్ళు నిండాయి. ఖచ్చితంగా ఈ మార్పు కోసమే ఎదురు చూస్తూ ప్రార్థించిన సురేష్‌కి తప్పిపోయిన కుమారుడు తిరిగి వచ్చినంత ఆనందం కల్గి ప్రేమగా అవినాష్‌ని దగ్గరకి తీసుకొన్నాడు. అవినాష్ తనంతట తనే విషయాలు షేర్ చేసుకొనేదాక సురేష్ ఏమి మాట్లాడలేదు. అన్ని విన్న తర్వాత ఇద్దరు కలిసి ప్రార్థించారు. సురేష్ అవినాష్‌ని గైడ్ చేస్తూ, దేవుని ప్రేమ మనిషి పట్ల ఎంత అపారమైందో

తెలియజేసాడు. తెలిసి తెలియక చేసిన ప్రతి తప్పును దేవుని దగ్గర ఒప్పుకోమన్నాడు. ప్రతి శనివారం జరిగే బైబిల్ స్టడీని లీడ్ చేయడానికి ఈ మధ్యనే గ్రూప్ వన్ లో ఉతీర్ణత సాధించి ఉన్నత ఉద్యోగం సంపాదించిన వినయ్ అన్న "హౌ టు ఎక్సెల్ ఇన్ స్టడీస్" అనే స్పెషల్ టాక్ తీసుకోవడానికి వస్తున్నాడని, ఇది ఎగ్జామ్స్ టైం కనుక ఈ విధంగా స్టూడెంట్స్‌ను ప్రోత్సహించడానికి ఈ చిన్న ప్రోగ్రాం నిర్వహిస్తునట్లు చెప్పి, తమ్ముడూ! నువ్వు తప్పకుండా రావాలని చెప్పాడు.

శనివారం... బైబిల్ స్టడీస్‌కి చాలా మంది స్టూడెంట్స్ హాజరుఅయ్యారు. వారిలో కొందరు దేవుని ఎరుగని వారు (ఇతర విశ్వాసానికి చెందినవారు) కూడా ఉన్నారు. అక్కడ వాతావరణం అవినాష్‌కి ఎంతో నచ్చింది. సీనియర్ స్టూడెంట్స్ రిసీవింగ్, ఆత్మీయ పలకరింపులు... తను అటెండయిన ఇ.సిని గుర్తుకు తెచ్చాయి.

విజయ్ అన్న... నేటి యువతరానికి సరిపోయేలా చాలా మోడ్రన్‌గా, నీట్‌గా ఉన్నాడు. వినయ్ అన్నకి సమయం ఇవ్వబడింది.

మన సిద్ధపాటు పద్ధతిలో ఉన్నప్పుడు ఆలోచన తగ్గుతుంది. క్రమం లేనప్పుడు ఒత్తిడికి లోనయ్యి ఆందోళనకు గురవుతాం.

1.ఒక ప్రణాళిక అవసరం. అంటే సబ్జెక్ట్ వైజ్ టైం టేబుల్ అవసరం.
2.చదివినవి చాలా కాలం గుర్తుండాలంటే ఎక్కువ సార్లు రివిజన్ చేయాలి.
3.ప్రాముఖ్యమైనవి ఒక నోట్స్‌లో టిప్స్‌గా రాసుకోవాలి.
4.ప్రతి గంటకి గ్యాప్ తీసుకొని చదవాలి.
5. ఆహార నియమాలు పాటించాలి.
6.ఉదయం 5-8 గం॥ వరకు చదివితే 100%
ఉదయం 9-1 వరకు 60%
మధ్యాహ్నం 1-4 వరకు 20%
సాయంత్రం 4-7 వరకు 40%
రాత్రి 7-10 వరకు 60%
రాత్రి 10-12 వరకు 60%
అర్ధరాత్రి 12-5 వరకు 20% గుర్తుంటుందని ఒక సర్వేలో వెల్లడయింది. వేకువ జామున లేచి చదవడం ఎంతో మంచి అలవాటు.
7.ఏదైనా ఎక్కువ కాలం గుర్తుంచుకోవాలంటే దానిని బాగా తెలిసిన వస్తువుతోనో, నిజ జీవిత సంఘటనతోనో, మనుష్యులతోనో జతచేయాలి.
8.పరీక్షల సమయంలో ప్రమాద ఘంటికలు
1.ఎక్కువగా భయపడడం, చిరాకుపడడం, కృంగిపోవడం
2.స్మార్ట్ ఫోన్స్ వాడడం
3.ఒంటరిగా ఉండడానికి ఇష్టపడడం
4.చూడకూడనివి చూడాలనే ప్రేరేపణ
5.ప్రేమ, స్నేహాల పేరులో ఎవరికి వారే తమ భవిష్యతును పాడు చేసుకోవడం.
6.డ్రగ్స్, ఆల్కాహాల్ వాడకం
7.జీవితంలో వచ్చే సమస్యలను ఎదుర్కోవడానికి శక్తి లేకపోవడం
8.ఎక్కువ పోటీ తత్వం పెరిగిపోవడం


ఇవన్నీ వినయ్ అన్న చాలా అనర్గళంగా చెప్పుకుపోతూ పవర్ పాయింట్ ప్రజెంట్ కూడా చేస్తున్నాడు. అన్న చెప్తున్న అన్ని విషయాలు తన జీవితానికి పోల్చిచూసుకుంటున్నాడు అవినాష్. వచ్చిన విద్యార్థులందరు కూడా తమ జీవితాలకు పోల్చుకుంటూ వింటున్నారేమో? అన్పించేంతగా నిశ్శబ్దంగా, కన్నార్పకుండా చూస్తూ వింటున్నారు. అలా వినయ్ అన్న చెప్పుకుపోతూ తన జీవిత సాక్ష్యం వివరించాడు. తనని దేవుడెందుకు రక్షించుకున్నది, తన 'కెరీర్' లో ఆయన సహాయం అన్నీ వివరంగా చెప్తూ, చెప్పకనే జ్ఞానమిచ్చేవాడు దేవుడే, ఆయనే యేసు క్రీస్తు అని చెప్పాడు చక్కగా.

విద్యాసంబంధమైన పరీక్షలు ఒక దశలో ఆగిపోతాయి. జీవితంలో వచ్చే పరీక్షలు మనం లోకాన్ని విడచి పోయేంత వరకు ఉంటాయి. 'చదువు' పాఠం నేర్పి పరీక్ష పెడుతుంది, జీవితం పరీక్ష పెట్టాక పాఠం నేర్పుతుంది. చాలా సార్లు పాఠం నేర్చుకోకుండా జీవితాన్ని అంతం చేసుకుంటారు. జీవితం పెట్టే పరీక్షలో చాలా మంది ఫెయిలవుతారు ఎందుకంటే ప్రతివారికి భిన్నమైన క్వశ్చన్ పేపర్ ఉంటుందని గ్రహించక ఇతరులను కాపీ కొట్టడానికి ప్రయత్నించడమే దీనికి కారణం. మానవుని జీవితానికి అర్థం, పరమార్థం అతను ఎదుర్కొంటున్న ప్రతి ప్రశ్నకు, పరీక్షకు సమాధానం యేసు క్రీస్తులోనే దొరుకుతుంది. యేసు క్రీస్తు గురించి ఇంకా ఎవరైనా తెలుసు కోవాలనే ఆసక్తి ఉంటే మీకివ్వబడిన స్లిప్‌లలో మీ పేరు, అడ్రస్ రాయవల్సిందిగా కోరుతున్నాం అన్నాడు సురేష్ అన్న మంచి ముగింపు నిస్తూ...

తన జీవితంలో ఎదుర్కొనే సమస్యలకు విద్యాసంబంధమైన పరీక్షలకు దేవుని సహాయం ఎంతో అవసరమని గ్రహించాడు అవినాష్. దేవునికి వ్యతిరేకమైన పనులకు, జీవితానికి ఎప్పుడూ చోటు ఇవ్వకూడదని దేవుని సన్నిధిలో ప్రార్థించాడు, నిర్ణయించుకున్నాడు. పరిస్థితులను బట్టి ఆత్మనూన్యతా భావంతో నిన్ను నీవు తక్కువ అంచనా వేసుకోకుండా క్రీస్తు స్వారూప్యంలో ఉన్నానని గుర్తెరిగి ఆయన ప్రియ బిడ్డగా నేను గాక మరెవరు సాధిస్తారు? అనే ధోరణిలో లక్ష్యం వైపుకు సాగిపోవాలని సురేష్ అన్న తనతో చెప్పిన విషయాలు కూడా గుర్తుకొచ్చాయి. పరీక్షల్లో స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించినంత ఆనందం, ప్రశాంతత కల్గింది అవినాష్‌కి.

# Book Review

Library / – లైబ్రరీ




Book : The Holiness of God
Writer : R.C Sproul
Publishers : Tyndale House Publishers
Cost : Rs 916/-
For copies : Amazon, OM Books

ఈ పుస్తకంలో దేవుని పరిశుద్ధత గూర్చి వివరించిన విషయాలు జీవితానికి ఒక వెలిగింపుగా ఉంటాయి.

దేవుని పరిశుద్ధత అర్థమైతేనే గాని “నేను పరిశుద్ధుడనై యున్నాను గనుక మీరును పరిశుద్ధులై యుండుడి” అనే వాక్యం మనకు అర్థం కాదు. ఈ పుస్తకం గురించి జాన్ పైపర్ రాస్తూ I could not put it down until I finished the compelling analogy R.C Sproul was unfolding. ‘The Holiness of God’ is my favourite of his books అని ప్రశంసించారు. దేవుని పరిశుద్ధత ఎంత గంభీరమైనది అంటే ఆయన సన్నిధిలో ఉండే దేవదూతలు దేవునిని ప్రేమామయుడు ప్రేమామయుడు లేదా దయామయుడు దయామయుడు అని స్తుతించడం లేదు కాని పరిశుద్ధుడు పరిశుద్ధుడు పరిశుద్ధుడు అని ముఖమును, కాళ్లను కప్పుకొని భయంతో ప్రతిక్షణం కొనియాడుతున్నారు. దేవుని పరిశుద్ధత అర్థం చేసుకోకుండా దేవునిలో మరి ఏ ఇతర లక్షణాలను అనగా ఆయన ప్రేమను, న్యాయాన్ని, కృపను గాని సరిగా అర్థం చేసుకోలేము. ఈ పుస్తకంలో దేవుని పరిశుద్ధత గూర్చి చదువుతున్నప్పుడు ఎంత పాపులమో మనకు అర్థమవుతుంది. అలాగే స్వనీతి ద్వారా దేవుని ఎందుకు సంతృప్తిపరచలేమో మరియు దేవుడు ఉచితంగా ఇచ్చిన రక్షణ ఎంత గొప్పదో మనకు అర్థమవుతుంది. దైనందిన జీవితంలో అన్యాయం అని అనిపించిన సంఘటనలు మరియు దేవుని నాయ్యాన్ని ప్రశ్నించే పరిస్థితులన్నిటిలో దేవుని న్యాయం ఎంత అత్యున్నతమైనదో గ్రహించి, దానికి మనలను మనం అప్పగించుకోవడానికి ఈ పుస్తకం దోహదపడుతుంది. దీనిని చదివిన తర్వాత మనం జీవించి ఉండడానికి కారణం కేవలం దేవుని కృప అనే అభిప్రాయానికి రాకుండ ఉండలేము. ఈ పుస్తకం దేవునిపట్ల ఇప్పటి వరకు మనకున్న ఆలోచనా విధానాన్ని మార్చి ఆయన పరిశుద్ధతకు భయపడి ఆయన ఎడల కృతజ్ఞత కలిగి ఆయన కృప మీద ఆధారపడి జీవించేటట్లు మనలను ప్రభావితం చేస్తుంది. కాబట్టి దీనిని సొంతం చేసుకొని విలువైన దేవుని సత్యాలను గ్రహించి లోతైనా ఆత్మీయ అనుభవం పొందాలని నా ప్రార్థన.

**– సహో.టి.నాని బాబు**
(యు.ఇ.యస్.ఐ – టి.యస్ లిటరేచర్ సెక్రటరీ)





# ఫిబ్రవరి 2020 ప్రార్థనాంశాలు

**ఈస్ట్ తెలంగాణా**

రీజనల్ కో–ఆర్డినేటర్ సహో. వేణు
డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్: ఖమ్మం – సహో. దయాకర్
వరంగల్ – సహో. యం. అనీల్
స్టాఫ్: సహో. రాజేష్ దాసరి
స్టాఫ్ కో–ఆర్డినేటర్ సహో. ఎల్. శ్రీధర్
గ్రాడ్యుయేట్ హెల్పర్:సహో. కె. కిరణ్ కుమార్,

**ఏటూరు నాగారం:**స్థానిక విద్యార్థుల కాంటాక్ట్స్ నిమిత్తం ప్రార్థించండి.

**ములుగు:**నలంద కాలేజ్ స్టూడెంట్స్‌కు జరిగిన క్రిస్మస్ ప్రోగ్రామ్స్ బట్టి స్తుతించండి.

ములుగు, పసర మరియు గోవిందరావ్ పేటలలో స్థానిక విద్యార్థుల కాంటాక్ట్స్ కొరకు, ఇబియస్ స్టార్ట్ అగునట్లు ప్రార్థించండి.

**తొర్రూర్:**ఎస్టి హాస్టల్‌లో ప్రారంభమైన ఇబియస్ కొరకై సుత్తించండి.

వి.ఎం.ఆర్ పాలిటెక్నిక్ కళాశాలలో బాయ్స్ మరియు గర్ల్స్ ఇబియస్ కొరకు, ఇబియస్ తీసుకునే బైబిల్ స్టడీ లీడర్స్ కొరకు, బిసి హాస్టల్ స్టూడెంట్స్ ఇబియస్ వెన్ను, సిస్టర్ ఉపేంద్ర వివాహం మరియు గర్ల్స్ బైబిల్ స్టడీ నిమిత్తం ప్రార్థించండి.

**రాంపూర్:**స్టూడెంట్స్ ఫాలో అప్, స్థానికంగా ఇబియస్ స్టార్ట్ అగునట్లు, బ్రదర్ అరుణ్ మరియు రాజుల కొరకు, సంస్థను నడిపించుటకు కావలసిన జ్ఞానం కొరకు ప్రార్థించండి.

**ఘనపూర్:**రాజకుమార్ హాస్టల్ మరియు ఎస్సి హాస్టల్‌లో ఇబియస్ కొరకై స్తుతించండి.

రాజ్‌కుమార్ హాస్టల్ స్టూడెంట్స్ స్టడీస్, ఎస్సి హాస్టల్ విద్యార్థుల ఇబియస్ కండక్ట్ చేయుటకు చర్చ్ వారు పర్మిషన్ ఇచ్చునట్లు, హాస్టల్ మరియు ఎస్సి హాస్టల్‌లో ఇబియస్ తీసుకునే బైబిల్ స్టడీ లీడర్స్ కొరకు ప్రార్థించండి.

**జనగాం:**ఎస్సి హాస్టల్ మరియు బిసి హాస్టల్‌లో విద్యార్థుల మధ్య ఇబియస్ స్టార్ట్ అగునట్లు పాజిటివ్‌గా ఆన్సర్ చేయడాన్ని బట్టి స్తుతించండి.

ఇబియస్ కండక్ట్ చేయుటకు చర్చ్ వారు పర్మిషన్ ఇచ్చునట్లు, ఇబియస్ తీసుకునే బైబిల్ స్టడీ లీడర్స్ కొరకు ప్రార్థించండి.

**వరంగల్:**జరిగిన క్రిస్మస్ ప్రోగ్రామ్స్, బ్రదర్. శ్యాంబాబు కుమారుడు ప్రిన్స్‌కు స్వస్థత, ట్రైకాన్ అటెండ్ అయిన డెలిగేట్స్, బ్రదర్. సుభాష్ కుటుంబానికి ఆర్థిక అవసరాలలో దేవుడు సహాయం చేసినందుకు, సిస్టర్. స్మైలీ యుజిసి నెట్ పరీక్ష క్వాలిఫై అగుటను బట్టి స్తుతించండి.

క్రిస్మస్ ప్రోగ్రామ్స్‌లో అంగీకరించిన స్టూడెంట్స్ కొరకు, సీనియర్ స్టూడెంట్స్ స్పిరుచ్యువల్ గ్రోత్, ఇబియస్ బిబియస్ మరియు ఎంపిసిల కొరకు, జరుగుచున్న డిటి క్యాంప్, సహోదరుని కోల్పోయిన సిస్టర్. తేజ మరియు బ్రదర్. డేవిడ్ కుటుంబ ఆదరణ కొరకు, ఇజియఫ్ కమిటీ, బ్రదర్. సుదీష్ కుటుంబ ఆర్థిక అవసరాల నిమిత్తం, వారి కుమార్తె అనీ సీనియర్ ఇంటర్ ఎగ్జామ్స్, బ్రదర్. వినోద్ గృహము కొరకు, బ్రదర్. హరిబాబు ట్రాన్స్‌ఫర్ నిమిత్తం ప్రార్థించండి.

**నార్త్ తెలంగాణా**

రీజనల్ కో–ఆర్డినేటర్: సహో. కె. శ్రీనివాస్
డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్: అదిలాబాద్ – సహో. లూథర్ కింగ్
కరీంనగర్ – సహో. డి. రాము
స్టాఫ్: కరీంనగర్ – సహో. ఎన్. మోహన్
స్టాఫ్‌కో–ఆర్డినేటర్ : – సహో. నెహెమ్యా

**కరీంనగర్:**జరిగిన సెమీ క్రిస్మస్ ప్రోగ్రాంను బట్టి స్తుతించండి.

ఫాలో అప్ ప్రోగ్రామ్స్, గర్ల్ మినిస్ట్రీ, గ్రాడ్యుయేట్ కుటుంబాల కొరకై, పరిచర్య నిమిత్తం ప్రార్థించండి.

**పెద్దపల్లి:** సెమిస్టర్ ఎగ్జామ్స్, గడిచిన సంవత్సరం దేవుని కాపుదలకై స్తుతించండి.

జె.యన్.టి.యు మంథనిలో గర్ల్స్ మినిస్ట్రీ, క్రమమైన బైబిల్ స్టడీస్, అవుట్ గోయింగ్ స్టూడెంట్స్ కొరకు, స్టూడెంట్స్ స్పిరిచ్యువల్ గ్రోత్, అందరు పరిచర్యలో చురుకుగా పాల్గొనునట్లు ప్రార్థించండి.

**ఆదిలాబాద్:** ఐదుగురు బిలీవింగ్ స్టూడెంట్స్, క్రమంగా జరుగుచున్న బైబిల్ స్టడీస్, న్యూ కాంటాక్స్, ట్రైకాన్‌కు అటెండ్ అయిన మెంబర్స్ అందరిని బట్టి స్తుతించండి.

గ్రాడ్యుయేట్స్ అందరూ ఇజియఫ్‌కు రెగ్యులర్‌గా అటెండ్ అగునట్లు, అందరూ దర్శనం కలిగి పరిచర్యలో ఇన్వాల్వ్ అగునట్లు, న్యూ ఫ్యామిలీస్ కొరకు, స్థానిక స్టూడెంట్స్‌ను రీచ్ అగునట్లు, స్టాఫ్ రమ ఆరోగ్యం మరియు ప్రయాణాల నిమిత్తం ప్రార్థించండి.

**చెన్నూర్:** దేవుడు మా బాధ్యతలలో, స్టూడెంట్స్ స్టడీస్ మరియు మినిస్ట్రీలో చేస్తున్న సహాయం కొరకు, బ్రదర్.విజయ్ మరియు బ్రదర్.జాన్ వెస్లీ కుటుంబాలు మరియు బ్రదర్.మహేష్ ట్రైకాన్ అటెండ్ అగుటను బట్టి స్తుతించండి.

ఇంటర్ సెకండ్ ఇయర్ ఎగ్జామ్స్ వ్రాయు స్టూడెంట్స్ స్వప్న మరియు పుష్పల కొరకు, ఇజియఫ్ క్రమంగా మరియు అర్థవంతంగా జరుగునట్లు ప్రార్థించండి.

**హుజూరాబాద్:** ప్రస్తుతం జరుగుచున్న పరిచర్య, ట్రైకాన్‌కు అటెండ్ అయిన ఒక కుటుంబం, ఇద్దరు సింగిల్ గ్రాడ్యుయేట్స్ మరియు ఇద్దరు స్టూడెంట్స్ బట్టి స్తుతించండి.

ఇజియఫ్ క్రమంగా మరియు అర్థవంతంగా జరుగునట్లు, సింగిల్ గ్రాడ్యుయేట్స్ సెటిల్మెంట్ కొరకు, సిస్టర్.మేరి వివాహం, బ్రదర్.తిరుపతి యొక్క తండ్రి గారి ఆరోగ్యం, అర్థవంతమైన పరిచర్య జరుగునట్లు ప్రార్థించండి.

## వెస్ట్ తెలంగాణా

రీజనల్ కో–ఆర్డినేటర్: సహో. ఆర్. వినయ్ కుమార్
డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్: నిజామాబాద్ – సహో. జి. మహారాజ్
మెదక్ – సహో. పి. నరేంద్ర
స్టాఫ్: కామారెడ్డి – సహో. కె. రవికుమార్
సంగారెడ్డి – సహో. సి.హెచ్. ప్రభాకర్
గ్రాడ్యుయేట్ హెల్పర్ సహో. డి. సుధాకర్

**కామారెడ్డి:** జరిగిన క్రిస్మస్ ప్రోగ్రామ్స్ సిఎస్ఐ చర్చ్‌లో అటెండ్ అయిన 220 మంది విద్యార్థులు మరియు ఎస్సి హాస్టల్‌లో అటెండ్ అయిన 130 మంది విద్యార్థులను బట్టి స్తుతించండి.

డిగ్రీ సెమిస్టర్ ఎగ్జామ్స్ మరియు సూడెంట్స్ హెల్త్, ప్రిపరేషన్, సౌందర్య ఆంటీ ఆరోగ్యం, బ్రదర్.సుదర్శన్ తల్లిగారి ఆరోగ్యం, బ్రదర్.లింగయ్య, బ్రదర్.సంపత్ కుటుంబాల నిమిత్తం ప్రార్థించండి.

**సంగారెడ్డి:** ఎస్సి,బిసి మరియు స్థానిక హాస్టల్స్‌లో జరిగిన క్రిస్మస్ ప్రోగ్రామ్స్‌ను బట్టి స్తుతించండి.

ఫాలో అప్ కొరకు, బ్రదర్.నాగిరెడ్డి, సిస్టర్.వినోదల కొరకై, సిస్టర్.విక్టోరియా జాబ్ ప్లేస్మెంట్, బ్రదర్.సునీల్ కుమార్ జాబ్ ఛేంజ్ నిమిత్తం ప్రార్థించండి.

**సిద్దిపేట:** ఇందూర్ ఇంజనీరింగ్ కాలేజ్‌లో బైబిల్ స్టడీ ప్రారంభించడానికి కృప చూపినందుకు, ఇజియఫ్‌లో యాడ్ అయిన నూతన సభ్యుల కొరకై, గవర్నమెంట్ మెడికల్ కాలేజిలో గర్ల్స్‌కి బైబిల్ స్టడీ స్టార్ట్ అగుటను బట్టి స్తుతించండి.

రెగ్యులర్ స్టూడెంట్ బైబిల్ స్టడీ కొరకు, రెగ్యులర్ ఇజియఫ్ కొరకు, స్టూడెంట్స్ ఫాలో అప్ కొరకు ప్రార్థించండి.

## సెంట్రల్ తెలంగాణా

రీజనల్ కో–ఆర్డినేటర్: సహో. బి. దేవరాజ్
డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్: హైదరాబాద్ – సహో. వై సత్యవేలు
రంగారెడ్డి – సహో. సి. శ్రీకాంత్
స్టాఫ్: హైదరాబాద్ – సహో. కె. గాబ్రియేల్
రంగారెడ్డి – సహో. జి. సందీప్
స్టాఫ్‌కో–ఆర్డినేటర్స్: వికారాబాద్ – సహో. సి.హెచ్. నాగరాజు
రంగారెడ్డి – సహోదరి ఎలిజబెత్ సాలోమోన్
హైదరాబాద్ – సహో. రాజ్ కుమార్
గ్రాడ్యుయేట్ హెల్పర్స్: రంగారెడ్డి
సహో. బి. రామకృష్ణ, హైదరాబాద్
సహోదరి. ప్రవల్లిక

**సైనిక్‌పురి:** బిసి హాస్టల్‌లో ప్రారంభించబడిన ఇబియస్, జరిగిన క్రిస్మస్ ప్రోగ్రాం మరియు ఇయు సండే బట్టి స్తుతించండి.

గర్ల్స్ ఫాలోఅప్, ఎఫెక్టివ్ బైబిల్ స్టడీస్, 1:3 మైక్రో ప్రేయర్ సెల్స్, స్టూడెంట్స్ గ్రాడ్యుయేట్స్ చురుకుగా పాల్గొనునట్లు, సింగిల్ గ్రాడ్యుయేట్స్ యొక్క వివాహాల కొరకై ప్రార్థించండి

**షాద్‌నగర్:** జరిగిన ఆల్ నైట్ ప్రేయర్, క్రిస్మస్ ప్రోగ్రాం, ఇజియఫ్‌ను బట్టి స్తుతించండి.

**ఎల్.బి నగర్:**ప్రేయర్ డే, టెస్టిమోని రిట్రీట్, సూడెంట్స్ వ్రాసిన ఎగ్జామ్స్, సిస్టర్. అక్సా ఆరోగ్యం బట్టి స్తుతించండి. సూడెంట్స్ రిజల్ట్స్, సిస్టర్. అక్సా ఆరోగ్యం కొరకు, క్రమమైన బిబియస్ మరియు ఎంపిసిల కొరకు, సింగిల్ గ్రాడ్యుయేట్స్ సెటిల్మెంట్, జాబ్స్ కొరకు, గ్రాడ్యుయేట్స్ కుటుంబాల కొరకై ప్రార్థించండి.

**వనస్థలిపురం:**హాస్టల్స్‌లో జరిగిన క్రిస్మస్ ప్రోగ్రామ్స్, సూడెంట్స్ స్టడీస్ మరియు హెల్త్ బట్టి స్తుతించండి.

బ్రదర్. నితీష్ తండ్రి గారి ఆరోగ్యం, ఎంటెక్ ప్రాజెక్ట్ కొరకు, సిస్టర్. స్పందన కాంపిటిటివ్ ఎగ్జామ్స్ ప్రిపరేషన్, బ్రదర్. వినయ్ స్టడీస్, బ్రదర్. రామకృష్ణ కుటుంబ రక్షణ, అందరి స్పిరిచ్యువల్ గ్రోత్, స్టూడెంట్స్ రిజల్ట్స్ రొరకై ప్రార్థించండి.

**మల్కాజ్ గిరి:**జరిగిన క్రిస్మస్ ప్రోగ్రాం కొరకై స్తుతించండి. ఫాలోఅప్, సిస్టర్. హవీల బ్యాంక్ ఎగ్జాం ప్రిపరేషన్, సిస్టర్. మాధురి కుటుంబ రక్షణ, అన్ని బైబిల్ స్టడీస్ నిమిత్తం ప్రార్థించండి.

**సన్‌సిటీ:**అన్ని గాదరింగ్స్‌లో దేవుడు చేసిన సహాయానికై, ఇసి క్యాంప్, డిటి క్యాంప్‌కు అటెండ్ అయిన విద్యార్థుల కొరకై, ప్రేయర్ వాక్స్ మరియు క్రిస్మస్ ప్రోగ్రామ్స్ బట్టి స్తుతించండి.

ఫాలోఅప్ వర్క్, వాలిడిక్టరీ, న్యూ ఇయర్ ప్లాన్, బ్రదర్. సుబ్బారావ్ పి. హెచ్‌డి పూర్తి అగుటలో దేవుని సహాయం కొరకు, ఆర్థిక సమస్యలతో ఉన్న బ్రదర్. శాంతరాజ్ కొరకై, అవివాహిత మరియు నిరుద్యోగ గ్రాడ్యుయేట్ల కొరకు, స్టూడెంట్స్ స్టడీస్‌లో ఎక్సెల్ అగునట్లు, యల్.టి మరియు సియంటిసికు డెలిగేట్స్‌ను సిద్దపరచుటకు, ఫైనల్ ఇయర్ స్టూడెంట్స్ మాదిరికరంగా జీవించునట్లు ప్రార్థించండి.

**సనత్ నగర్:**క్రిస్మస్ ప్రోగ్రాం బట్టి స్తుతించండి.

బ్రదర్స్. విశాల్ రాజ్, వెంకట్ రావ్, రామకృష్ణ ల వివాహాల కొరకై, క్రిస్మస్ ఫాలో అప్, రెగ్యులర్ బైబిల్ స్టడీస్, బ్రదర్. అశోక్ గవర్నమెంట్ జాబ్ నిమిత్తం ప్రార్థించండి.

**వికారాబాద్:**రెండు స్థలాలలో జరిగిన క్రిస్మస్ ప్రోగ్రామ్స్, స్టూడెంట్స్ మరియు గ్రాడ్యుయేట్స్ జీవితాలలో దేవుని కృపకై స్తుతించండి.

సిస్టర్. స్వర్ణ కళ సేఫ్ డెలివరీ, స్టూడెంట్స్ మరియు గ్రాడ్యుయేట్స్ అర్థవంతంగా క్వయిట్ టైం మరియు పరిచర్యలో చురుకుగా పాల్గొనునట్లు, స్టాఫ్. నాగరాజ్ ఆరోగ్యం నిమిత్తం ప్రార్థించండి.

**అగ్రికల్చరల్ యూనివర్సిటి:**బాయ్స్ బైబిల్ స్టడీస్ స్టార్ట్ అయినందులకు, అవుట్ గోయింగ్ స్టూడెంట్స్ కొరకు, గర్ల్ సూడ్టెంట్స్‌కు రెగ్యులర్ బైబిల్ స్టడీస్, స్టూడెంట్స్ స్పిరిచ్యువల్ గ్రోత్, డిటి మరియు యల్.టి క్యాంప్‌లకు అటెండ్ అగునట్లు ప్రార్థించండి.

**కూకట్‌పల్లి:**చైతన్య క్యాంపస్‌లలో రెగ్యులర్‌గా జరుగుచున్న బైబిల్ స్టడీస్ (3 బిబియస్, 2 ఇబియస్), 2000 మంది విద్యార్థులకు సువార్త ప్రకటించుటకు దేవుడు సహాయం చేయుటను బట్టి స్తుతించండి.

స్టూడెంట్స్ మరియు గ్రాడ్యుయేట్స్ స్పిరిచ్యువల్ గ్రోత్, మినిస్ట్రీలో అందరు చురుకుగా పాల్గొనునట్లు, స్టూడెంట్స్ ఫాలో అప్, సిస్టర్. గ్రేస్ యొక్క తల్లి గారి మరియు బ్రదర్. అనిల్ యొక్క తండ్రి గారి పూర్తి స్వస్థత నిమిత్తం ప్రార్థించండి.

**రామంతాపూర్:**బ్రదర్. శ్రీను మరియు సిస్టర్. త్రివేణిలకు దేవుడు అనుగ్రహించిన బాబు కొరకు, బ్రదర్. చైతన్యకు మంచి ఆరోగ్యం కొరకు, ట్రైకాన్‌కు అటెండ్ అయిన స్టూడెంట్స్ మరియు గ్రాడ్యుయేట్స్ బట్టి స్తుతించండి.

టిబితో బాధపడుచున్న సిస్టర్. జయ స్వస్థత కొరకు, బ్రదర్. జయకుమార్ జాబ్ కొరకు, కిడ్స్ అవిష, నేవాన్, జేడాన్, జాషువా ల కొరకు, బ్రదర్. సాగర్ గవర్నమెంట్ జాబ్ ప్రిపరేషన్, ఆస్థమా తో బాధపడుచున్న సిస్టర్. స్వాతి కొరకై ప్రార్థించండి.

**ఓయు:**జరిగిన క్రిస్మస్ ప్రోగ్రామ్స్, ఇబియస్, బిబియస్ మరియు ఇజియఫ్ బైబిల్ స్టడీస్‌ను బట్టి స్తుతించండి.

ఫాలో అప్ ప్రోగ్రామ్స్, 4 హాస్టల్స్‌లో ఇబియస్ ప్రారంభించుటకు, అర్థవంతమైన మరియు క్రమమైన ఇబియస్ మరియు బిబియస్‌ల కొరకు, స్టడీస్‌లో సహాయం అవసరమైన విద్యార్థులకు గ్రాడ్యుయేట్లు సహాయపడునట్లు ప్రార్థించండి.

**ఘట్‌కేసర్:**జరిగిన సెమీ క్రిస్మస్ ప్రోగ్రామ్స్ కొరకు, 20 మంది స్టూడెంట్స్ ఫాలో అప్ అటెండ్ అగుటకు, ప్రిన్స్టన్ కాలేజ్‌లో లభించిన కాంటాక్ట్స్ కొరకై స్తుతించండి.

స్టూడెంట్స్ స్పిరిచ్యువల్ గ్రోత్, బైబిల్ స్టడీస్ అన్నియూ దేవుని మహిమార్థమై జరుగునట్లు, పరిచర్యలో గ్రాడ్యుయేట్స్ అందరూ చురుకుగా పాల్గొనునట్లు, అప్ కమింగ్ ప్రోగ్రామ్స్ కొరకు, బ్రదర్. స్వామి మరియు సిస్టర్. లలిత దంపతులకు దేవుడు సంతానం అనుగ్రహించునట్లు ప్రార్థించండి.

**బిహెచ్ఇఎల్:**ట్రైకాన్‌కు అటెండ్ అయిన గ్రాడ్యుయేట్స్ అందరి కొరకై, జరిగిన థాంక్స్ గివింగ్ ప్రోగ్రాం బట్టి స్తుతించండి.

నూతన విద్యార్థుల ఫాలో అప్ మరియు వారికి ఇబియస్ స్టార్ట్ అగునట్లు, బైబిల్ మరియు మైక్రో ప్రేయర్ సెల్స్ క్రమంగా అర్థవంతంగా జరుగునట్లు, సిస్టర్.నిస్సి సుఖ ప్రసవం నిమిత్తం, ట్రైకాన్ అటెండ్ అయిన గ్రాడ్యుయేట్స్ తమ నిర్ణయాలలో స్థిరంగా ఉండి పరిచర్యలో చురుకుగా పాల్గొనునట్లు ప్రార్థించండి.

**బోయినపల్లి:**ట్రైకాన్‌కు అటెండ్ అయిన మెంబర్స్ అందరి కొరకు, జరిగిన థాంక్స్ గివింగ్ ప్రోగ్రాం, బ్రదర్.తిలక్ గృహ రిజిస్ట్రేషన్, బ్రదర్.ఎల్లస్వామికి 15 సంవత్సరాలు వరల్డ్ విజన్ సంస్థలో చేసిన పరిచర్యకై ఇచ్చిన అవార్డును బట్టి స్తుతించండి.

క్రమమైన బైబిల్ స్టడీస్, బోయినపల్లి మరియు కొంపల్లి ఇజియఫ్‌లు, గ్రాడ్యుయేట్స్ పరిచర్యలో చురుకుగా పాల్గొనునట్లు, మేడ్చల్ ప్రాంతంలో నివసిస్తున్న గ్రాడ్యుయేట్ కుటుంబాల కొరకు, బ్రదర్.జాకబ్ తండ్రి గారి ఆరోగ్యం, ఉద్యోగ రీత్యా మెక్సికోలో ఉంటున్న బ్రదర్.రాజేష్ కుటుంబం కొరకై, బ్రదర్.రాహుల్ మేజర్ ప్రాజెక్ట్, స్టీఫెన్ మరియు ఎఫ్రాయిం ఎగ్జామ్స్, సిస్టర్.పార్వతి సుఖ ప్రసవం మరియు కుటుంబ రక్షణ నిమిత్తం ప్రార్థించండి.

**అమీర్‌పేట:**జరిగిన క్రిస్మస్ ప్రోగ్రామ్స్, గర్ల్స్ ఫాలో అప్, బ్రదర్.బాబాకు దేవుడు అనుగ్రహించిన పాప కొరకు, ట్రైకాన్ అటెండ్ అయిన సభ్యులందరిని బట్టి స్తుతించండి. బాయ్స్ ఫాలో అప్, మైక్రో ప్రేయర్ సెల్స్, బిబియస్, ఇబియస్‌లు క్రమంగా జరుగునట్లు, అందరి స్పిరిచ్యువల్ గ్రోత్, సింగిల్ గ్రాడ్యుయేట్ల జాబ్స్ మరియు వివాహాల నిమిత్తం, సిస్టర్.ఫరీదా మరియు ఆమె కుమార్తె ఆరోగ్యం, సిస్టర్.శిరీష సుఖ ప్రసవం, బ్రదర్.మస్తాన్ మరియు ముంతాజ్ దంపతులకు సంతానం కొరకు, గ్రాడ్యుయేట్ కుటుంబాలన్నిటి నిమిత్తం ప్రార్థించండి.

**సికింద్రాబాద్:**గడిచిన సంవత్సరం పరిచర్యలో దేవుని కృప, ట్రైకాన్‌కు అటెండ్ అయిన 10 మంది డెలిగేట్స్, బ్రదర్.అశోక్ మరియు బ్రదర్.అబ్రహాం లను బైక్ యాక్సిడెంట్ నుండి కాపాడినందుకు, క్రమంగా జరుగుచున్న బైబిల్ స్టడీస్, జాయ్ సెమిస్టర్ రిజల్ట్స్ బట్టి స్తుతించండి.

జాయ్ మరియు జిష్ట్ రిజల్ట్స్ కొరకు, ఇయు స్టూడెంట్స్ స్పిరిచ్యువల్ గ్రోత్, బ్రదర్.రమణ జేఎల్ ఎగ్జాం, బ్రదర్.నారాయణ కుటుంబ రక్షణ, నూతన కమిటీ దేవుని చిత్తములో పరిచర్యను నడిపించునట్లు, ఇజియఫ్ మెంబర్స్ అంతా క్రమంగా ఇజియఫ్‌కు అటెండ్ అగునట్లు, క్రమంగా కాంట్రిబ్యూషన్ పంపునట్లు, సిస్టర్.అర్చన జాబ్, బ్రదర్.విష్ణు యుపిఎస్సి ప్రిపరేషన్ మరియు కుటుంబము దేవునికి మహిమకరంగా కట్టబడునట్లు, సిస్టర్.వినోలియా ఆరోగ్యం, సిస్టర్.జూబ్లి తల్లి గారి ఆరోగ్యం, బ్రదర్.శీనివాస్ జాబ్ మరియు మినిస్ట్రీ బాలెన్స్ చేయునట్లు కుటుంబ రక్షణ నిమిత్తం ప్రార్థించండి.

**హయత్ నగర్:**బ్రదర్.మాన్య, సిస్టర్.స్నేహల జాబ్స్, శామ్యూల్ స్టెరట్, స్టీవెన్ రిచర్డ్ ఆరోగ్యం కొరకు, మాన్య ప్రమోషన్ మరియు ట్రాన్స్‌ఫర్, సిస్టర్.సంధ్యకు దేవుడు అనుగ్రహించిన గర్భఫలాన్ని బట్టి స్తుతిస్తూ వారి ఆరోగ్యం నిమిత్తం ప్రార్థించండి. బ్రదర్.పాల్‌కు గవర్నమెంట్ జాబ్, బ్రదర్.రంగారావు ఫ్యామిలీ, బ్రదర్.కోటేశ్వరరావు ఫ్యామిలీ కొరకు, సిస్టర్.రత్న గవర్నమెంట్ జాబ్ కొరకు, ఇజియఫ్ మరియు బైబిల్ స్టడీస్ క్రమంగా జరుగునట్లు ప్రార్థించండి.

**వనస్థలిపురం:**జరిగిన క్రిస్మస్ ప్రోగ్రాం, ట్రైకాన్ అటెండ్ అయిన డెలిగేట్స్ బట్టి స్తుతించండి.

బ్రదర్.వినయ్ ఎగ్జాం రిజల్ట్స్, స్పిరిచ్యువల్ గ్రోత్ మరియు కుటుంబం కొరకు, బ్రదర్.నితీష్ ప్రాజెక్ట్, తండ్రి గారి ఆరోగ్యం, సహోదరుని యొక్క వివాహం, జాబ్ మరియు ఆత్మీయ ఎదుగుదల కొరకు, బ్రదర్.రామకృష్ణ కేరీర్, కుటుంబ రక్షణ నిమిత్తం ప్రార్థించండి.

**సైదాబాద్:**జరిగిన క్రిస్మస్ ప్రోగ్రామ్స్, ఎంవియస్ఆర్ మరియు టికేఆర్ కాలేజిల క్రిస్మస్ ప్రోగ్రాం ఫాలో అప్, స్టూడెంట్స్ అందరూ ట్రైకాన్‌కు అటెండ్ అయినందుకు, ఎంవియస్ఆర్ మరియు టికేఆర్ స్టూడెంట్స్‌కు రెగ్యులర్‌గా జరుగుచున్న బిబియస్‌ను బట్టి స్తుతించండి.

సంతోష్ నగర్, మీర్ పేట స్టూడెంట్స్ ఫాలో అప్ కొరకు, ఎంపిసిలు క్రమంగా జరుగునట్లు, అప్ కమింగ్ ప్రోగ్రామ్స్, సూడెంట్స్ అందరూ స్టడీస్‌లో ఎక్సెల్ అగునట్లు ప్రార్థించండి.

**ఇబ్రహీంపట్నం:**సిద్ధార్థ కళాశా విద్యార్థులకు క్రమంగా జరుగుచున్న బి.బి.యస్ నిమిత్తం, గురునానక్ విశ్వవిద్యాలయం నందు జరుగుచున్న ఇంగ్లీష్ ఇవాంజెలిజ్టిక్ బైబిల్ స్టడీస్ బట్టి స్తుతించండి.

బ్రదర్.రాము కుటుంబం కొరకు, కొన్ని కుటుంబాలు పరిచర్య నిమిత్తం తీర్మానించుకొని ఇబ్రహీంపట్నం రాగలుగుటకు, సిద్దార్ధ కళాశాల మరియు గురునానక్

యునివర్శిటీ విద్యార్థుల ఆత్మీయ ఎదుగుదల కొరకు మరియు వారి స్టడీస్ కొరకు ప్రార్థించండి.

**సన్‌సిటీ:** క్రమమైన, అర్ధవంతమైన ఇ.జి.యఫ్ బైబిల్ స్టడీ నిమిత్తం, కాళీమందిర్ బాలుర వసతిగృహంలో ప్రారంభమైన ఇ.బి.యస్ కోసం, నూతనంగా ప్రారంభించిన లేడీ గ్రాడ్యుయేట్ ప్రేయర్ వాక్ కొరకు, ట్రైకాన్‌కు హాజరైన వారిని బట్టి స్తుతించండి.

ప్రారంభించిన లేడీ గ్రాడ్యుయేట్స్ ప్రేయర్‌వాక్ క్రమంగా జరుగునట్లు మరియు గర్ల్స్ మధ్య పరిచర్య అభివృద్ధికి ఉపయోగపడునట్లు, ఇ.జి.యఫ్ సభ్యుల మధ్య ట్రైకాన్ లో నేర్చుకున్న ఐక్యత, ప్రేమ, ప్రార్థన ప్రభావవంతంగా కొనసాగునట్లు, 2020 వార్షిక ప్రణాళిక కొరకు, వాలిడెక్టరీ ఫంక్షన్ కోసం, బ్రదర్స్ భరత్, శాంతరాజ్, అభినవ్, సిస్టర్స్.ఆనంది, నీలిమ, దీప్తిల వివాహం మరియు భవిష్యత్తు కొరకు ప్రార్థించండి.

### సౌత్ తెలంగాణా

రీజనల్ కో-ఆర్డినేటర్: సహో. వెంకన్న
డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్స్: నల్గొండ - సహో. సి.హెచ్. రాబర్ట్
మహబూబ్‌నగర్ - సహో. వెంకస్వామి
స్టాఫ్: మహబూబ్‌నగర్ - సహో. ఓబులేసు
నల్గొండ - యస్. శ్రీనివాస్
గ్రాడ్యుయేట్ హెల్పర్:-సహో. జి. దేవేందర్, గద్వాల్

**కోదాడ:** ట్రైకాన్ అటెండ్ అయిన సభ్యులందరి కొరకు, బ్రదర్.రమేశ్ ఆరోగ్యం, బ్రదర్.ఆదం కుమార్ ట్రైకాన్ కోఆర్డినేటర్‌గా భాద్యత నిర్వహించుటకు దేవుడు చేసిన సహాయాన్ని బట్టి స్తుతించండి.

బ్రదర్.రమేశ్ ఆరోగ్యం కొరకు, సిస్టర్.మహిమ, సిస్టర్.సుష్మ మరియు సిస్టర్.లేఖన ఆరోగ్యం కొరకు, మిషన్స్, ఫెలోషిప్ మరియు టెస్టిమోని రిట్రీట్ కొరకు, సిస్టర్.పావని, సిస్టర్.శైలజ, బ్రదర్.జోసఫ్, బ్రదర్.జోయల్ వివాహం కొరకు, స్టూడెంట్స్ రిజల్ట్స్, ఎంపిసి, ఇబియస్ మరియు బిబియస్‌ల కొరకు ప్రార్థించండి.

**జడ్చెర్ల:** జరిగిన 3 క్రిస్మస్ ప్రోగ్రామ్స్, రెండవ సెమిస్టర్ రాసిన స్టూడెంట్స్ కొరకై స్తుతించండి.

మంచి రిజల్ట్స్, స్టూడెంట్స్ స్పిరిచ్యువల్ స్టెబిలిటీ, ఎంపిసిలు క్రమంగా జరుగునట్లు ప్రార్థించండి.

**గద్వాల్:** ఇజియఫ్ బైబిల్ స్టడీ, స్టూడెంట్స్ బైబిల్ స్టడీస్, ఇయు కోఆర్డినేటర్ నిమిత్తం ప్రార్థించండి.

**మిర్యాలగూడ:** జరుగుతున్న పరిచర్య బట్టి స్తుతించండి. స్టూడెంట్స్ ఆత్మీయ ఎదుగుదల కొరకు ప్రార్థించండి.

## వార్తలు

**1.** ప్రపంచ దేశాలను వణికిస్తున్న కరోనా వైరస్‌ను ధీటుగా ఎదుర్కొనేందుకు తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు సర్వం సిద్ధం చేశామని వైద్యాశాఖ ఉన్నతాధికారులు తెలిపారు. కరోనా నోడల్ కేంద్రమైన గాంధీ ఆస్పత్రిని వైద్యశాఖ ముఖ్య కార్యదర్శి శాంతకుమారి, ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ యోగితారాణా జి.ఎం.ఈ రమేష్ రెడ్డి వైద్యశాలను సందర్శించి కల్పించిన వసతులు, సౌకర్యాలపై సంతృప్తి వ్యక్తం చేసారు. గాంధీ ఆస్పత్రి, మెడికల్ కాలేజి పాలనా యంత్రాంగం, వైరాలజీ ల్యాబ్ అధికారులు, సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనంతరం జి.ఎం.ఈ రమేష్ రెడ్డి మీడియాతో మాట్లాడుతు ప్రమాదకరమైన బయోమెడికల్ వేస్టేజీ డిస్పోజల్ పై ప్రధానంగా చర్చించామన్నారు. నోడల్ కేంద్రమైన గాంధీ ఆస్పత్రిలో కరోనా వైరస్ కోసం 24 గంటలు అందుబాటులో ఉండే హెల్ప్‌లైన్ నంబర్ 9392249569 ని ఏర్పాటు చేశామన్నారు.

**2.** ఫోన్ ఎడిక్షన్‌తో భావ ప్రకటన నైపుణ్యాన్ని కోల్పోతున్న యువత ముఖాముఖి మాట్లాడేందుకు తడబాటు పడుతూ, వాట్సాప్ మెసేజ్‌లు, చాటింగ్ లే కమ్యూనికేషన్స్‌గా మారుచున్న వైనం. మానసిక వైద్యుల పరిభాషలో చెప్పే 'షైనెస్' సమస్యలు ఇటీవల కాలంలో పెరుగుతున్నాయి. ఇందుకు ఇరవై నాలుగు గంటలు మొబైల్ ఫోన్‌కు అతుక్కుపోవడమే ప్రధాన కారణమని మానసిక వైద్యనిపుణులు స్పష్టం చేసారు.


**3.** భారతదేశంలో 2018లో దాదాపు 11.6 లక్షల కేన్సర్ కేసులు కొత్తగా నమోదైనట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూ.హెచ్.ఒ) వెల్లడించింది. సరైన జాగ్రత్తలు తీసుకోని పక్షంలో రాబోయే 20 ఏళ్ళలో మధ్య ఆదాయ దేశాల్లో కేన్సర్ మరణాల రేటు 60% పెరిగే అవకాశం ఉందని డబ్ల్యూ.హెచ్.ఒ హెచ్చరించింది.

**4.** హైదరాబాద్ మెట్రోరైలు మరో కొత్త రూట్లో పరుగులు తీయడం ప్రారంభించింది. జెబియస్-ఎంజిబియస్ రూట్లో ఇది ప్రయాణికులకు అందుబాటులోకి వచ్చింది. 7వ తేదిన సాయంత్రం 4 గం॥లకు జెబియస్ వద్ద జరిగిన కార్యక్రమంలో సి.ఎం కె.సి.ఆర్ జెండా ఊపి ఈ మూడవ మెట్రో రైలు కారిడార్‌ను ప్రారంభించారు.

**5.** జాతీయ సీనియర్ వెయిట్ లిఫ్టింగ్ చాంపియన్ షిప్‌లో తెలంగాణ వెయిట్ లిఫ్టర్ ప్రియదర్శిని కాంస్య పతకం సాధించింది. 49 కేజీల విభాగంలో ప్రియదర్శిని మొత్తం 168 కేజీల (స్నాచ్‌లో 70 + క్లీన్ అండ్ జెర్క్‌లో 98) బరువెత్తి మూడో స్థానంలో నిలిచింది.

# బ్లెయిజ్ పాస్కల్

ప్రఖ్యాత శాస్త్రవేత్త – ఆధునిక నాగరిక ప్రపంచ రూపకర్త – 1623–1662



అది 1654 వ సంవత్సరం, అక్టోబరు మాసం. ఒక వ్యక్తి ప్రతిదినం లాగానే తన గుర్రపు బండిని తానే నడుపుకుంటూ తన ఊరి దగ్గరలోని నదిపై కట్టిన వంతెన మీదకు వెళ్ళాడు. కాని అనుకోకుండా గుర్రాలు రెండు నదిలోకి దూకాయి. ఈ సంఘటనలో దేవుని కృపను బట్టి బండి మాత్రం పిట్టగోడ వరకూ వచ్చి దానిపై ఆనుకుంది. అప్పటికే అనారోగ్యంతో ఉన్న ఆ వ్యక్తి షాక్‌కు గురయ్యాడు. అతి కష్టం మీద స్పృహలోకి వచ్చాడు. దీనితో అతని నరాలు చిట్లి నిద్రలేని రాత్రులు గడిపేవాడు. ఆ సంఘటన అతని జీవితంలో పెనుమార్పులు తీసుకొని వచ్చింది. ఆ వ్యక్తి ఎవరో కాదు ప్రపంచ ప్రఖ్యాత శాస్త్రజ్ఞుడు బ్లెయిజ్ పాస్కల్.

బ్లెయిజ్ పాస్కల్ ఫ్రాన్స్ దేశానికి చెందిన గణిత శాస్త్రజ్ఞుడు, పదార్థ విజ్ఞాన శాస్త్రజ్ఞుడు, మత తాత్వికుడు మరియు వేదాంతి. 1654 వ సంవత్సరంలో జరిగిన ఒక దుర్ఘటనలో ఆయన దాదాపుగా ప్రాణాన్ని కోల్పోయే స్థితి నుండి పునర్జన్మను పొందడమే కాకుండా నూతన జన్మను కూడా పొందాడు. యేసు క్రీస్తు వ్యక్తిత్వంపై ఆయన సిద్ధాంతం ఆధారపడి ఉండేది. హేతువు ద్వారా కన్నా హృదయం ద్వారానే ఒకడు దేవుని అనుభవపూర్వకంగా తెలుసుకోగలడని ఆయన నమ్మకం.

### బాల్యం

పాస్కల్ ఫ్రాన్స్ దేశంలోని క్లెర్మాంట్–ఫెరాండ్ అనే స్థలంలో 1623 వ సంవత్సరంలో జన్మించాడు. అతని తల్లి అంటోనెట్ బెగాన్ . అతనికి మూడేళ్ళ వయస్సు ఉన్నప్పుడే ఆమె మరణించింది. అతని తండ్రి ఎటిన్ పాస్కల్ కూడా గణితశాస్త్రమంటే ఎంతో మక్కువగలవాడు. ఆయన స్థానిక న్యాయస్థానంలో కూడా సభ్యుడిగా ఒక గౌరవనీయమైన స్థానం కలిగి ఉండేవాడు. పాస్కల్‌కు ఇద్దరు సహోదరీలు గిల్బర్ట్ మరియు జాక్విలిన్. తన భార్య మరణించిన 5 సంవత్సరాల తరువాత ఎటిన్ పాస్కల్ కుటుంబంతో సహా పారిస్ నగరానికి వచ్చాడు. ఆయన తన పిల్లల పోషణ భారాన్ని తానే చూసుకోవాలనే తలంపుతో పునర్వివాహం చేసుకోలేదు. వారందరు చిన్నతనం నుండే బాలమేధావులుగా ఎంతో ప్రతిభను కనబర్చేవారు. ముఖ్యంగా బ్లెయిజ్ గణిత శాస్త్రం మరియు విజ్ఞాన శాస్త్రంలో అధికమైన అభిరుచిని కలిగియుండేవాడు.

పిల్లవాడిగా పాస్కల్‌కు ప్రతి విషయం తెలుసుకోవాలనే జిజ్ఞాస ఉండేది. ఏదైనా ఒక అద్భుత విషయాన్ని చూస్తే నవ్వి, ఉదాసీనంగా ఉండేవాడు కాదు. అది ఎలా జరిగింది అని తెలుసుకోవడానికి ప్రయత్నించేవాడు. తన కుమారుని మేధా పటిమను చూసి తండ్రి ఆశ్చర్యపోయేవాడు. గణిత శాస్త్రం జోలికి పాస్కల్‌ను వెళ్ళనీయకూడదని తలంచాడు. గణిత శాస్త్ర అధ్యయనం మనస్సును నిర్బంధించి, వశపరచుకొని మిగతా వాటి మీద ధ్యాస లేకుండా చేస్తుందని ఆయన భయపడేవాడు. అందుకే లాటిన్ మరియు ఇతర భాషలలోని కఠినమైన పాఠాలను నేర్చుకొనే ఏర్పాటు చేసి గణిత శాస్త్ర అధ్యయనానికి సమయం లేకుండా చేసేవాడు. కాని బ్లెయిజ్ యొక్క సహజసిద్ధమైన కోరిక, జిజ్ఞాస వాటినన్నిటిని అధిగమించింది.

### ఆవిష్కరణలు

పాస్కల్ తన 16 వ ఏటనే కోనిక్ సెక్షన్స్‌ను రచించాడు. ఆర్కిమెడిస్ కాలం తరువాత గణిత శాస్త్రంలో జరిగిన విశిష్టమైన రచన ఇదే అని ఫ్రెంచ్ దేశస్థులంతా అతనిని కీర్తించారు. ఆ తరువాత అతడు కాలిక్యులేటింగ్ మెషీన్‌ను కనుగొన్నాడు. మూడు సంవత్సరాలు పరిశోధన చేసి 50 నమూనా యంత్రాలను, పాస్కలైన్ కాలిక్యులేటర్స్ అని పిలువబడే 20 యంత్రాలను రూపొందించాడు.

పాస్కల్ తన మేధా పటిమతో వాయువుకు బరువు ఉంటుందని, మెర్క్యూరీ లెవల్ వాతావరణానికి అనుగుణంగా మారుతుందని కనిపెట్టాడు. దీని ఫలితంగానే సెప్టెంబర్ 19, 1648 లో అతడు 'బారోమీటర్' ను ప్రపంచానికి అందించాడు. అప్పటికి పాస్కల్ వయస్సు 20 ఏళ్ళు. ఆ తరువాత అతడు ఎన్నో ప్రయోగాలు చేసి అనుదినం జీవితానికి అవసరమయ్యే క్రొత్త విషయాలను కనుగొన్నాడు.

### మతం పై ఆస్తకి

1646 లో పాస్కల్ యొక్క తండ్రి జారిపడడంతో ఆయన తుంటి ఎముక విరిగింది. చికిత్స చేయుట కొరకు ఆ దేశంలో ప్రసిద్ధులైన ఇద్దరు వైద్యులు వారి గృహానికి వచ్చేవారు. వారిరువురు కాథలిక్ బోధలలో నిష్ణాతులు. వారిలో తరుచూ సంభాషిస్తూ బ్లెయిజ్ కూడా కాథలిక్ మత బోధల పట్ల ఆకర్షితుడయ్యాడు. ఆ సమయంలో ఆయన అగస్టీన్ స్థాపించిన శాఖకు పరిచయమయ్యాడు. ఇది అతనిలో జరిగిన మొదటి మార్పుగా పాస్కల్ భావించేవాడు. ఆ తరువాత అతడు కొద్దికాలం పూర్తిగా ప్రక్కకు తొలిగి (1648–1654) మధ్యకాలంలో లోకానుసారమైన జీవితం జీవించాడు. 1651 లో అతని తండ్రి మరణించాడు. ఒక సోదరి వివాహం చేసుకొని తన భర్తతో వేరొక ప్రదేశానికి వెళ్ళింది. తన చెల్లెలు జాక్విలిన్ ఆస్తినంతా పాస్కల్‌కు రాసి సన్యాసిగా పోర్ట్ రాయల్ అనే ప్రదేశానికి వెళ్ళిపోయింది. ఈ సంఘన పాస్కల్‌ను ఎంతో కృంగదీసింది. అతడు పూర్తిగా ఒంటరి వాడయ్యాడు. అతడు ఇహలోక వ్యాపారంలో చిక్కుకుని దేవునికి దూరమయ్యాడు.

### పునర్జన్మ

1654 నవంబర్ 23 సోమవారం పాస్కల్ జీవితంలో ఎంతో ప్రాముఖ్యమైనది. రాత్రి కాల సమయంలో 10.30 నుండి 12.30 గంటల మధ్య అతనికి ఒక దర్శనం కలిగింది. ఆ రాత్రి నిద్రపట్టక బైబిల్ చదువుతూవుండగా అకస్మాత్తుగా ఒక అగ్ని జ్వాల తనను చుట్టివేయడం గమనించాడు. మిరుమిట్లు గొలిపే కాంతికి అతని కళ్ళు మసకబారి పోయాయి. ఆ అద్భుతమైన ఘడియ మాటలలో వివరించలేనని అంటాడు పాస్కల్. ఒక అనూహ్యమైన శక్తి అతనిని ఆవరించింది. అతనిలో ఒక వింత ప్రక్రియ ప్రారంభమయ్యి అతని అభిరుచులను ఇష్టాలను రూపుమాపి ఒక నూతన వ్యక్తిగా మార్చింది. దైవ కృప ఆయన హృదయంలోనికి వచ్చి గొప్ప కార్యాన్ని చేసింది. తన సోదరి స్వార్థరహిత జీవితం కూడా అతడిని తన్మయుడిని చేసింది. అతడు కొంతకాలం తన వైజ్ఞానిక పరిశోధనలన్నీ ప్రక్కన పెట్టి ప్రభువు తనతో మాట్లాడిన 'అవసరమైన దానిని' వెదకడం ప్రారంభించాడు. ఈ ఉన్నతమైన అన్వేషణకు తనను తాను అంకితం చేసుకున్నాడు.

పాస్కల్ తన పునర్జన్మ అనుభవాన్ని ఇతరులతో పంచుకునేందుకు అనువుగా వెంటనే 'ఆన్ ద కన్వర్షన్ ఆఫ్ ద విన్నర్' అనే పుస్తకాన్ని రాసాడు. "నా జనులు రెండు నేరములు చేసియున్నారు. తమ కొరకు జీవ జలముల ఊట అయిన నన్ను విడిచి యున్నారు. తమ కొరకు తొట్లను అనగా బద్దలైన నీళ్ళు నిలువని తొట్లను తొలిపించుకొని యున్నారు" (యిర్మీయా 2:13) అనే వచనం ద్వారా దేవుడు తనతో మాట్లాడినట్లు పాస్కల్ తెలియజేసాడు. ఈ మాటలు పాస్కల్ మనస్సులో కలవరం లేపాయి. తానూ బుద్ధిపూర్వకంగా ప్రభువు తట్టు తిరిగి నీళ్ళు నిలవని బద్దలైన తొట్లు అనగా కేవలం విజ్ఞాన జీవితంలోనే నిమగ్నమై పరలోకాన్నే మర్చిపోయే అలసత్వంలో ఉన్నానని గుర్తించాడు. ఆయన పాదాల దగ్గర వదిలిపెట్టిన ఏ జీవజల ఊటనైతే (యేసును) ఇంతకాలం వదిలేసాడో ఆ విమోచకుడిని ఆశ్రయించాడు. ఆ దినం నుండి తాను మరణించేవరకు యేసే సర్వస్వంగా బ్రతికాడు పాస్కల్.

### పాస్కల్ రచనలు

1656–57 మధ్యకాలంలో పాస్కల్ అనేక రచనలు చేసాడు. కాథలిక్ మత పద్ధతులను ఎన్నిటినే పాపపు ఆచారాలుగా కొట్టివేసాడు. అతడు రాసిన 18 ఉత్తరాల సంపుటి 'ప్రొవిన్షియల్ లెటర్స్' ఎంతో ప్రాచుర్యం పొందింది. అతని రచనలు ప్రఖ్యాత ఫ్రెంచ్ రచయితలైన వోల్టేర్, రూసో లను కూడా ప్రభావితం చేశాయి. క్రైస్తవ విశ్వాసాన్ని పెంపొందించుటకు 'పెన్సిస్' అని పిలువబడే గ్రంథాన్ని పాస్కల్ రచించాడు. ఇది అతని మరణానంతరం ముద్రించబడింది. తన సహోదరిని తిరిగి రావలసినదిగా విజ్ఞాపన చేస్తూ ఆయన రాసిన రచనలు కూడా ఎంతో ప్రాచుర్యం పొందాయి.

వైజ్ఞానిక సంబంధమైన అనేక పరిశోధనలతో కూడిన రచనలు చేసాడు పాస్కల్. 'ఎస్సేస్ ఆన్ కోనిక్స్' మరియు 'న్యూ ఎక్స్పెరిమెంట్ విత్ ద వ్యాక్యుం' మొదలగు గణిత శాస్త్రం మరియు పదార్థ శాస్త్రాలకు సంబంధించిన అనేక ఆవిష్కరణలకు సంబంధించిన రచనలను చేసాడు పాస్కల్. 1662లో పారిస్ నగరంలో యంత్రాలతో నడిచే మొట్ట మొదటి పబ్లిక్ బస్ లైన్‌ను నడిపించి యాంత్రిక రంగంలో తనలోని మేధా పటిమను ప్రపంచానికి తెలియజేసాడు. అతని ఆవిష్కరణలతో నాగరిక ప్రపంచానికి బాటలు వేసాడు పాస్కల్.

### ముగింపు

1662 ఆగష్టు 19 న తీవ్ర అనారోగ్యానికి గురై తన 39 వ ఏట ప్రభువు సన్నిధికి చేరాడు పాస్కల్. తన అంతం దగ్గర పడుతున్నప్పుడు 'నా కోసం శ్రమ పొంది చనిపోవడానికి వచ్చిన విమోచకుడి వైపు నా చేతులు చాపుతున్నాను' అని పలికాడు. 'దేవుడు నన్నెన్నడు విడిచిపెట్టడు' అన్న అతని చివరి మాటలు అతని సమాధి మీద చెక్కబడ్డాయి. ఫ్రాన్స్ చరిత్రలో అనేక మంది గొప్ప వ్యక్తులు జన్మించారు కాని వారందరిలో విశిష్టమైన వ్యక్తిగా తన కాంతిని విశ్వమంతటా వెదజల్లాడు పాస్కల్.

(పై వ్యాసము ఇంటర్నెట్ వనరుల ఆధారంగా సేకరించబడింది)

**– సహోదరి. రూత్ వినయ్,** రంగారెడ్డి జిల్లా.

# యోవాబు



అబీషై, యోవాబు, అశాహేలు సెరూయా కుమారులు. సెరూయా, అబీగయీలు దావీదుకు సహోదరీలు. దావీదు సైన్యానికి యోవాబు సేనాని కాగా అబీషై, ఆశాహేలు దావీదు కోసం తమ ప్రాణాన్నైనా ఇవ్వడానికి వెనుకాడని వీరులు. దావీదు ఇశ్రాయేలీయులందరి మీదను రాజైయుండి జనులందరికి నీతి న్యాయములు జరిగించు సమయంలో యోవాబు సైన్యాధిపతిగా ఉన్నాడు.

సౌలు మరణించిన తరువాత దావీదు యూదా పట్టణములోనికి, యూదా ప్రజల మధ్యకు నేను పోవచ్చునా అని దేవుని అడిగినప్పుడు దేవుడు సమ్మతించగా దేవుడు చెప్పినట్లు హెబ్రోనుకు తన వారిని వెంట బెట్టుకొని వెళ్ళి అక్కడ కాపురమున్నాడు. అంతట యూదా ప్రజలు యూదా వారి మీద రాజుగా దావీదునకు పట్టాభిషేకం చేసారు.

సౌలు యొక్క సేనాధిపతియైన అబ్నేరు సౌలు కుమారుడైన ఇష్బోషేతును మహనయిములో గిలాదు, ఎఫ్రాయిము, అషేరియులు, బెన్యామీను వారు, ఎజ్రయేలు వారి మీద రాజుగా పట్టాభిషేకం చేసాడు. ఇష్బోషేతు పరిపాలన రెండు సంవత్సరాలు సాగింది. అబ్నేరు, రాజైన ఇష్బోషేతు దాను గోత్రమునకు చెందిన గిబియోనుకు వచ్చి దావీదుపై కయ్యానికి కాలుదువ్వారు. వారిని ఎదిరించుటకు దావీదు సేనాని యోవాబు గిబియోనుకు రాగా వారి మధ్య ఘోర యుద్ధం జరిగింది. అబ్నేరు సైన్యం వారి ముందు నిలువ లేక పోయింది. యుద్ధభూమి నుండి అబ్నేరు పారిపోగా యోవాబు సోదరుడైన అశాహేలు అతనిని పట్టుకోవడానికి వెంటపడ్డాడు. అబ్నేరు అతనిని ఈటెతో చంపగా యోవాబు మరియు అబీషై తమ సోదరుడిని చంపాడనే కోపంతో అబ్నేరును తరుమసాగారు. సూర్యాస్తమయ సమయానికి అబ్నేరు తన సైన్యంతో గిబియోను అరణ్యంలోని ఒక కొండపై నిలిచి యోవాబుతో మమ్ములను తరుమవద్దని నీ సైన్యంతో నీవు చెప్పవచ్చును గదా అని అడిగినప్పుడు, యోవాబు యుద్ధమునకు నీవు రాకుండా ఉన్న యెడల మేము తిరిగిపోయి ఉండే వారమని చెప్పి ఇశ్రాయేలు వారిని తరుముట మానమని బాకా ఊది తన సైన్యంతో చెప్పగా వారు వారిని తరుముట మానారు, యోవాబు తన తమ్ముడైన అశాహేలును ఎత్తుకొని పోయి బెత్లెహేములోని తన తండ్రి సమాధి వద్ద పాతి పెట్టాడు. ఈ సంఘటనలో శత్రువైన అబ్నేరు ప్రాధేయపడినప్పుడు అతని మనవిని అంగీకరిస్తాడు. ఇక్కడ యోవాబు జీవితంలో క్షమా కోణం స్పష్టంగా కనిపిస్తుంది.

అమ్మోను రాజైన హానూను వద్దకు అతని తండ్రి చనిపోయిన సమయంలో, గతంలో తనకు సహాయము చేసినందుకు కృతజ్ఞతగా దావీదు తన సేవకులను అతనిని పరామర్శించుటకు పంపాడు. హానూను రాజు అమ్మోనీయుల పెద్దల మాటలను విని దావీదు సేవకులను అవమానపరుస్తాడు. అంత మాత్రమే గాక పొరుగు రాజులకు డబ్బు చెల్లించి రథములను, గుఱ్ఱములను అద్దెకు కుదుర్చుకొని దావీదుపై యుద్ధమును ప్రకటించాడు. దావీదు యోవాబుకు సైన్యాన్నిచ్చి యుద్ధానికి పంపుతాడు. యుద్ధరంగంలో యోవాబు మనము మన జనుల నిమిత్తము, మన దేవుని పట్టణముల నిమిత్తము ధైర్యముతో యుద్ధము చేద్దాము. దేవుడు తన దృష్టికి ఏది మంచిదో అది ఆయన చేస్తాడు అని ప్రకటించగా సైన్యం ముందుకు సాగింది. వారి ముందు అమ్మోనీయులు, సిరియనులు నిలువలేక పారిపోయారు. ఈ సంఘటనలో సేనాని యోవాబు తన కర్తవ్యాన్ని నిర్వర్తిస్తూ దేవుని మీద ఆధారపడి ఆయన దృష్టికి ఏది మంచిదో దానికి లోబడడానికి పూర్తిగా తీర్మానించుకోవడం చూస్తాము.

కుమారుడైన అబ్షాలోముతో దావీదుకు యుద్ధం ప్రారంభమైయింది. అబ్షాలోము సేనాధిపతి అమాశా ... అబీగయీలు కుమారుడు. దావీదు సైన్యాన్ని పంపుతూ యోవాబును, అబీషైని, యిత్తయిని పిలిచి జనులందరు

వినుచుండగా నా నిమిత్తము అబ్షాలోము నందు దయ చూపుడని కోరాడు. అబ్షాలోము సైన్యమైన ఇశ్రాయేలు వారు దావీదు సైన్యము ముందు నిలువలేక పోయారు. అబ్షాలోము కంచర గాడిద పై పారిపోతూ మస్తకి వృక్షము యొక్క కొమ్మలకు తన తల వెంట్రుకలు చిక్కుపడడం వల్ల చెట్టుకు వ్రేలాడుతున్న సమాచారం యోవాబుకు తెలిసింది. యోవాబు వెళ్ళి బాణములతో కొట్టి అబ్షాలోమును చంపాడు. ఈ సమాచారము రాజైన దావీదుకు తెలిసి కలతపడి గుమ్మమునకు పైగా నున్న గదికి ఎక్కిపోయి ఏడ్చుచుండగా ప్రజలందరికి యుద్ధములో పొందిన విజయము సంతోషానికి ప్రతిగా దు:ఖాన్ని మిగిల్చింది. ఇది తెలిసిన యోవాబు దావీదు వద్దకు వెళ్లి అబ్షాలోము కొరకు విలపిస్తూ నీ జనుల ప్రాణములను కాపాడిన సేవకులను సిగ్గుపరచ వద్దని, బయటకు వచ్చి ప్రజలను ధైర్యపరచ వలసిందిగా కోరాడు. దావీదు బయటకు రాగా ఇశ్రాయేలు వారు మాట్లాడుకుని దావీదును తమకు రాజుగా చేసుకున్నారు. ఈ సంఘటనలో యోవాబు రాజనీతి స్పష్టంగా కనిపిస్తుంది. నిరాశ, దు:ఖములో ఉన్న రాజును ధైర్యపరచి, ప్రోత్సహించి ఇశ్రాయేలు ప్రజలు తమకు రాజుగా చేసుకొనేందుకు పరిస్థితులను కల్పించాడు.

సౌలు కుమారుడైన ఇష్బోషెతుకు సైన్యాధిపతియైన అబ్నేరుకు సౌలు ఉపపత్నియైన రిస్పా విషయంలో విభేదములు వచ్చినప్పుడు అబ్నేరు ఇశ్రాయేలు ప్రజలను దావీదు తట్టు త్రిప్పుటకు నిబంధన చేసుకొనుటకు వెళ్ళి సమాధానముగా తిరుగు ప్రయాణమయ్యాడు. ఆ సమయంలో యోవాబు దావీదు నొద్దకు వచ్చి శత్రు పక్షంలోని అబ్నేరును ఎందుకు విడిచి పెట్టావని ప్రశ్నించి దూతల ద్వారా అబ్నేరును తిరిగి పిలిపిస్తాడు. తన తమ్ముడైన అశాహేలును ఈటెతో అబ్నేరు చంపాడనే విషయం యోవాబు మరచి పోలేదు. అబ్నేరు వచ్చినప్పుడు ఒంటరిగా మాట్లాడాలని పిలిచి కత్తితో పొడిచి చంపివేస్తాడు. ఈ సన్నివేశంలో యోవాబు యొక్క సాధారణ మానవీయ కోణం కనిపిస్తుంది.

బిక్రి కుమారుడైన షెబా ఇశ్రాయేలు ప్రజలు దావీదును విడుచునట్లు చేయగా దావీదు యోవాబు అన్నయైన అభిషైని షెబాను పట్టుకొని రమ్మని ఆజ్ఞాపించాడు. అబీషై, యోవాబు షెబాను తరుముచు పట్టణమును ముట్టడి వేయగా యుక్తిగల యొక స్త్రీ ఇశ్రాయేలీయుల పట్టణములో ప్రధానమగు పట్టణమును లయము చేయాలని, యెహోవా స్వాస్థ్యమును నిర్మూలము చేయాలని ఎందుకు ప్రయత్నిస్తున్నావని యోవాబును అడిగినప్పుడు, యోవాబు నేను నిర్మూలము చేయను, షెబాను మాకు అప్పగించుమని కోరినప్పుడు వారు షెబా తలను ఛేదించి యోవాబు యొద్ద పడవేయగా అతడు పట్టణమును విడిచి వెళతాడు. ఒకనిని బట్టి యెహోవా స్వాస్థ్యమునకు, ఇశ్రాయేలు పట్టణమునకు ఎలాంటి నష్టము కలిగించని వ్యక్తిని యోవాబులో చూస్తాము. అంతేకాక యుక్తిగల స్త్రీ మాటలు నెమ్మదిగా విని నమ్మి షెబా విషయాన్ని ఆమెకు అప్పగిస్తాడు.

అయితే, మరణశయ్యపై ఉండి దావీదు, యోవాబును గూర్చిన మాటలు కొంత ఆశ్చర్యమును కలిగిస్తాయి. తన సోదరుడైన అశాహేలును చంపినందుకు యోవాబు ఆబ్నేరును చంపి ప్రతికారం తీర్చుకుంటాడు. దావీదు యూదా వారి సమాచారం తీసుకురమ్మన యూదా వారి సేనాని అమాశ ఆలస్యంగా వచ్చినందుకు యోవాబు అతనిని కూడ కపటముతో చంపివేస్తాడు. ఈ రెండు విషయాలు దావీదు గుర్తుచేసుకుంటూ యుద్ధములో చంపినట్లుగా వారిని చంపాడు కాబట్టి నెరసిన తల వెంట్రుకలతో సమాధికి నెమ్మదిగా దిగనియ్యవద్దని తన కుమారుడైన సొలొమోనుతో చెప్తాడు. ఈ విషయాలు తెలుసుకున్న యోవాబు పారిపోయి యెహోవా గుడారములో బలిపీఠము వద్ద తల దాచుకుంటాడు. ఈ సమాచారమును రాజైన సొలొమోను తెలుసుకొని యెహోయాదా కుమారుడైన బెనాయాను యోవాబును చంపుటకు పంపినప్పుడు బెనాయా యోవాబును చంపివేస్తాడు. అరణ్యమందున్న యోవాబు ఇంటిలోనే అతనిని సమాధిచేస్తారు. యోవాబుకు బదులుగా బెనాయాను సేనానిగా సొలొమోను నియమిస్తాడు.

యోవాబు అను పేరుకు అర్థం 'యెహోవా అతని తండ్రి'. దావీదు క్షేమానికి కారణం దేవుని కాపుదల తరువాత అతని సేనాని అయిన యోవాబు. యోవాబు జీవితంలో రాజు యెడల నమ్మకత్వం, దేవుని యెడల భయం స్పష్టంగా కనిపిస్తాయి. కఠినమైన వజ్రానికి ఉన్న వివిధ కోణాలను, ముఖాలను యోవాబులో చూడవచ్చు.

**– సహో. విజయ్ ప్రసాద్**
సికింద్రాబాద్.

# DO YOU HAVE MILD COLD AND FEVER



**1.What is mild cold and fever? What are the causes?**

The germs that cause simple cold and fever are called viruses.

Viruses cannot be seen by human/ naked eye. It spreads from a person who has cold and fever to others through air/droplets.

**2.What are the difficulties due to mild cold and fever?**

- Running nose, sneezing
- Sore throat • Mild cough
- Body pain • Fever

Our body can normally fight against the viruses that causes mild cold and fever, and you will feel better within 3 to 4 days.

**3. What should we do when we get mild cold and fever?**

- Rest is needed.
- For fever and body pain, Paracetamol or syrup can be taken 3 times daily.
- If the fever and body pain is not high, Paracetamol may not be necessary.
- For runny nose and cough, you can contact the health workers to get medicines or syrup
- You need to take plenty of water.
- Nutritious food can be given to children with mild cold and fever. If there is less appetite small quantities can be given 6 to 7 times daily.
- Eucalyptus oil or vicks vaporub can be used. No need of injection. Many people take injection for mild cold and fever. This is wrong and unnecessary.
- Many doctors prescribe injection which is not needed. Since people believe that injection can only make them better, doctors wrongly prescribe injections to make more money.
- High dose medicines are not needed like amoxyline, tetracycline for common cold
- Since high of dose or strong medicines are being used for treating mild cold and fever, these powerful medicines may not work when you are very sick and that is when you are in need of them.

**4. When should you approach or consult the doctor/physician?**

**1) Children**

- When there is breathlessness or difficulty in breathing
- When the child is unable to breast feed or eat food
- Urine output is very less
- Ear pain or ear secretion

Take them to the doctor immediately.

**2) Adults**

- Chest pain while breathing
- Very high fever and unable to get up and stand
- No improvement even after 4 days and if he/she is very worried for any other reason

Consult a doctor.




# తరచుగా అడిగే ప్రశ్నలు

**1. పరీక్షల సిద్ధపాటులో మానసిక, శారీరక, ఆత్మ సంబంధమైన విషయాల ప్రాధాన్యత ఏమిటి?**

జ. పోటీ పరీక్షల సిద్ధపాటులో చాలాసార్లు మనం మానసికంగా, శారీరకంగా ఆత్మీయంగా కృంగిపోతాము.

We are very prone to deviate from focus while we are preparing for exams, due to several reasons like disappointment, disturbances, temptations etc......

We should believe that our God is absalute controller in our lives.

Our focus towards any competitive examinations will be determine by these 3 sensitive parameters...

i)Spiritually ii)Mentally iii)Physically

If we are spiritually connected to God, then we will become mentally, Physically stronger. It is applicable not only in competitive exams but also in other fields.

If you become weak mentally, physically.... let get access from God, get motivation from word of God and correct yourself, then continue in your respective track....

Based on availability and posibility take good food, and maintain good health, since good health gives good thoughts (Mentally, Physically)... we should ensure that we should maintain good health and Mentally strong and be focussed for competitive exam preparation.

దేవుని యొక్క చిత్తంలో దేవుడు మనకు ఉద్దేశించిన ఆత్మ సంబంధమైన విషయాలను నెరవేర్చాలి అంటే.... ఆయన బిడ్డలమైన మనము మానసిక మరియు శారీరక ఆరోగ్యం కలిగి ఉండాల్సిన అవసరం ఉందని నా అభిప్రాయం.

**2.Difference between academic exams and competitive exams ?**

I want you to understand that competitive exams are very much different than the academic exams. There is a bounded syllabus in academic exams. Where as in competitive exams like UPSC, APPSC etc.... there is no boundary in syllabus infact it is dynamic in nature.

In academic exams knowing the facts, concepts is sufficient where as in competitive exams knowing concept thoroughly and application of concept is also required. In order to succed in competitive exams, aspirant has to practice questions and different models and apply logic and concepts to solve the problems.

In academic exams absalute marks are given important but in competitive exams "Relative marks" are important.

The method of approach is different in competitive examination. Infact there are many toppers of different boards / colleges who failed to perform well in competitive exams.

Academic exams removes below average students where as in competitive exams even average students / above average / toppers of college are also eliminated since it has relative marks consideration based on vacancies.

For example... If a student gets more than 60% marks in conventional examination, it is stated that he has secured first class marks. On the other hand there is no concept of passing the examination in case of competitive examination. If there are 100 seats / vacancies, only top 100 candidates would be considered to be qualified.

I would like to give final conclusion in this regard is getting 90%, 95%.... 10/10GPA... holders are not gaurantee to get success in competitive exams. On the other hand an average student in academics having strong and sound fundamentals, understanding of concept and practicing properly will be surely get success in competitive examinations.

Ultimately the main back-up for competitive examinations is 'academic studies' only. If you studied fundamentals and concepts during academic studies that is added advantage for competitive exams.

**3. పరీక్షల ఒత్తిడిని ఎలా అధిగమించగలము?**

Generally feeling of stress will come due to lack of confidence, అంటే Subject పైన పట్టులేనపుడు, syllabus ను proper గా cover చేయలేనపుడు ఇంకా చెప్పాలంటే, Revision, Recollection, Rememberence, correct గా follow కానప్పుడు 'stress' గా ఫీల్ అవ్వడం జరుగుతుంది.

ఒక నిర్దుష్ట ప్రణాళికను రూపొందించుకుని, దాని ప్రకారం follow అయ్యి prepare అయినప్పుడు stress ను overcome చేయగలము.

As we know "Failing to plan is a plan to fail and Planing without execution is like Hallucination" కాబట్టి exam ను దృష్టిలో ఉంచుకుని దానికనుగుణంగా సిద్ధపడాల్సిన అవసరం ఉంది. అయితే "syllabus" ను cover చేయాలంటే daily, weekly, monthly plans ను

కలిగి ఉండాలి. ie our plan must be from nano level to high level. So that we may get complete command over the syllabus.

రాజైన 'సొలొమోను' దేవుని జ్ఞానం కొరకు మొఱపెట్టిన విధానం మన అందరికీ మాదిరిగా ఉన్నది....

II Chronicle 1:10,11.... నేను ఈ జనుల మధ్యను ఉండి కార్యములను చక్కపెట్టునట్లు తగిన జ్ఞానమును తెలివిని నాకు తెలియజేయుము.

.... అందుకు దేవుడు సొలొమోనుతో.... ఐశ్వర్యమునైనను, సొమ్మునైనను, ఘనతనైనను... అడుగక... తగిన జ్ఞానమును తెలివిని అడిగియున్నావు.....

God has a plan on you, he will execute that plan through you. During that execution you may feel it is boring process. But God is going to give a great success out of that boring process.

Plan (Your own) ET : Execution time

Plan (God) ET : Execution time i/ps from God

Our execution time will be reduced if we have plan which is allowed by God / plan which is having inputs from God. Since Godly plan have access to perfect execution without interruption.

Our own plan some times It is a unproductive and it will take more time to execute due to unexpected events. Due to this effect we may get more stress....

To avoid stress take inputs from God and make a plan, good deal of time with God, we may feel unproductive but in the long run we will actually save time on the overall tasks.

### 4. జవాబును వ్రాయుటలో గల మెలకువలేంటి? మరియు పరీక్షా సమయంను ఏవిధంగా ఉపయోగించుకోవాలి?

Nature of exam ను బట్టి జవాబును వ్రాసే పద్ధతి ఆధారపడి ఉంటుంది.

కొన్ని పరీక్షలు 3 step testing, 2 step testing, 1 single step testing ఉంటాయి.

i) Objective ii) Descriptive
iii) Group discussion / Interview

Objective exam attempt చేసేటప్పుడు, back-up concepts, fundamental... formulas, fingertips లో ఉండేలా revision చేయాల్సి ఉంటుంది.

Objective exams లో ప్రాముఖ్యంగా spend with accuracy very important ఉన్న 3hrs (or) 2 1/2 లో every second / minute ను proper గా utilize చేసుకోవాలి.

నా openion ప్రకారం Objective exam లో 3 అంచెలుగా paper ను solve చేయాల్సి ఉంటుంది.

i) Easy questions ii) medium / formula based questions iii) Tough / Hybrid questions

We need to read the competitive exam questions very carefully and understand them before attempting to answer. Even a smallest mistake we did.... a wrong answer also available in four options that will lag you in score.

Time is most important in an objective tests. Don't get struck in a particular question. If you find it to be too hard (or) feel you are wasting precious time on it just "Move-on" try it later, after you have finished remaining questions.

Many exams like UPSC-Civils, ESE, GATE, APPSC Gr-I, Banks, SSC-CGL, SSC-JE etc... uses '-ve marking' so dont guess your answer.

- Be very sure of what you are doing.
- It is better to leave a question that you are not confident otherwise due to '-ve marking' your score will be decreased.

In UPSC mains / Gr.I mains we have to remember that the answer you are going to write has to be effective in order to earn an advantage over the competition.

- Develop a basic mental framework of the answer before actually committing anything on paper.
- Don't overstretch your imagination.
- Suitable and Fitting introduction to answer is required
- Devide main body as paragraphs / bullet points.
- Relate the topic with corrent event (or) apply with contemporary issue.
- Wrap up your answer with a balanced conclusion

` in order to Operate above fuction in exams we ` need to exercise and practice thoroughly during preparation period itself.

### 5. సాధారణ విద్యార్థి (average Student) ప్రస్తుత పోటీ ప్రపంచంలో నిలబడటానికి మీరిచ్చే సలహాలు ఏమిటి?

జ.దేవుని యొక్క దృష్టిలో మనం అందరం అసాధారణ వ్యక్తులమని గుర్తెరగాలి. "నీలో ఉన్నవాడు" ఈ లోకంలో ఉన్నవారికంటే "గొప్పవాడు" అని గుర్తెరగాల్సిన అవసరం ఉందని నా భావన.

ఈ సాధారణ, అసాధారణ, failure student అనే విభజన academic marks ని ఆధారం చేసుకున్న ఒక మూస పద్ధతి అని భావన. This is because of lack of "Thought process".

Continued...30






Dear Brothersand Sisters in Christ!

Greetings to you all in the matchless name of our Lord and Saviour Jesus Christ.

It's a great joy to see and experience Gods extraordinary grace and faithfulness in having UESI-TS Second Conference, **TRICON 2020** from 11th – 14th Jan 2020 withthe theme **"UNITY LOVE & PRAYER** – John 17:20-23" at St. Mary's Group of Institutions, HayathNagar, Hyderabad.

TRICON 2020 started on 11th January 2020 at 6.00 PM with foreword and greetings by Mr. N. Sunil Kumar President **UESI-TS**, Welcome address by Mr. A.J. Anand Raj, Executive Secretary and Prayer by Mr. G. Sudhir Kumar State Secretary.

Mr. N Sunil Kumar, President of **UESI-TS** has released the conference souvenir and officially handed over the Program to TC2020 Conference Chairman Mr. Ch Moshe Babu. The Conference was led by Director Mr. Srinivas Rao and Mr. John Christopher lead the congregation to the time of meaningful Praise and Worship.

After the time of singing Keynote addresson "Unity, Love & Prayer" was brought to us by Mr. A.S. Isaac which led us to think about "Importance of Unity, Love and Prayer inthe fellowship".

"For all the people has been weeping as they listened to the Words of the Law". This dramatic and moving scene which is recorded during the days of Ezra and Nehemiah is repeated at the dawn of the New year in our State conference. We heard God's thundering voice through his servants Mr. Tejdor Tiewsoh and Mr. David Rajkumar. 2200 delegates were spell bound at the majesty of God and committed their lives in a special way. The theme of the conference 'Unity, Love and Prayer' was emphasized in a powerful way in all sessions. Apart from main messages, we had 3 plenary sessions and 15 seminars, and all resource persons did a marvellous job.

Inspirational singing coupled with mesmerizing music has lifted our hearts and we felt heaven on earth. Few legendslike Mr. Devaraj shared the background of their songs and motivated us sing and rejoice in the Lord. UESI diamonds of Telugu States were recognized and their enduring commitment to the Lord and to the ministry challenged all of us. Children program, introducing office bearers and staff, 4 minutes video on history of study centre, choreography by students are some of the highlights of the conference. We sold books worth of 5 Lacs and 800 T-shits with conference Logo. This is our second Triennial state conference after the formation of Telangana state and though it demanded laborious work, it left imprints that will last for a long time.

Throughout the conference all the delegates enjoyed God's Presence and experienced His faithfulness afresh. The Spirit of God ministered to our hearts in a very powerful way and all the delegates have been encouraged and challenged to serve the Lord.

A total of 2200 delegates have attended the conference and the details of the delegates as follows Students - 621, Unemployed Graduates – 207, Graduates – 220, Families – 308, Children – 366

To cater to the needs of delegates in the conference, 70 volunteers and Various Department In charges worked hard as soldiers.

GOD has showed abundant grace and met all the needs of the TRICON 2020 and concluded with surplus. All Glory to the Lord.


Respectfully Submitted by

**K. Adam Kumar,**

**Conference Coordinator**

PUZZLE

## ఫిబ్రవరి '20 పజిల్ - ఫిలేమోనుకు వ్రాసిన పత్రిక




**అడ్డం:**

3. పౌలుతో ఉన్న సహఖైదీ ఎవరు?
5. 'సహాయకరమైన' అనే అర్థమిచ్చు ఒక వ్యక్తి పేరేమిటి?
6. ఫిలేమోను ప్రేమను బట్టి పౌలుకు కలిగిన తృప్తి ఏమిటి?
7. పౌలు జతపనివాడు ఎవరు?
8. పౌలు దేనివిషయమై చెరసాలలో ఖైదీగా ఉండవలసి వచ్చెను?

**నిలువు:**

1. పౌలు దృష్టిలో ఒనేసిము ఎటువంటివాడు?
2. విశ్వాసిలో బలంగా నాటబడవలసిన గుణలక్షణం ఏమిటి?
4. పౌలు ఒనేసిమును దేనికొరకై తనతో ఉండాలని ఆశించాడు?
5. ఫిలేమోను ఇంట సంఘములో ఉన్న ఒక యోధుని పేరేమిటి?
7. ఫిలేమోను ఇంట సంఘములో ఉన్న 'ఫలభరితమైన' అనే అర్థమిచ్చు ఒక స్త్రీ పేరేమిటి?

## జనవరి '20 పజిల్ - మలాకీ (1-4 అధ్యాయములు)

**జవాబులు మరియు రెఫరెన్సులు**

**అడ్డం:**

4. అపవిత్రమైన భోజనము (1:7)
6. దొంగతనము (3:9)
7. పరిత్యజించుట (2:16)
8. జీవము సమాధానము (2:5)
9. బలిపీఠము (2:13)

**నిలువు:**

1. యెరూషలేము (2:11)
2. శాపగ్రస్తుడు (1:14)
3. యాజకులు (1:6)
5. నిబంధన (2:8)
7. పదియవభాగము (3:8)

**విజేతలు**

1. మెర్సీ గోపాల్, గద్వాల్
2. కె.బర్నబాస్, మంచిర్యాల
3. ప్రియా శశి కిరణ్, యల్.బి నగర్
4. ప్రశాంతి వేణు, వరంగల్
5. శామ్యూల్ జాన్, అచ్చంపేట
6. సంతోష ఇమ్మానుయేలు, సంగారెడ్డి

## తరచుగా అడిగే ప్రశ్నలు (FAQ)

Due to several parameters, some students will not be able to perform well in their academics, it does not mean that they did not fit for competitive examinations. Any student irrespective of their marks (or) division in academics - if they develop fundamental, logical thinking, commitment towards practice, definetley they will get succeed in competitive exams.

- The logic is so simple....

If we know the method / protocals... how to play cricket then it is easy to play irrespective of any format ie either test match (or) One day match (or) T-20.... what ever may be the exams we need to know the procedure to prepare competitive exams to get succeed.


**- కె. వెంకట కృష్ణ, కోఠి జోన్**
(వీరు ప్రస్తుతం డిప్యూటీ జనరల్ మేనేజర్ (ఇంజనీరింగ్) గా హైదరాబాద్ మెట్రోపాలిటన్ నీటి సరఫరా శాఖ నందు విధులు నిర్వహిస్తున్నారు)

# TREASURER'S REPORT

# కోశాధికారి కలం నుండి.....

**" వారు వాస్తవమైన జీవమును సంపాదించుకొను నిమిత్తము రాబోవు కాలమునకు మంచి పునాది తమ కొరకు వేసికొనుచు, మేలు చేయువారును, సత్క్రియలు అను ధనము గలవారును, ఔదార్యము గలవారును, తమ ధనములో ఇతరులకు పాలిచ్చువారునై యుండవలెనని వారికి ఆజ్ఞాపించుము" (1 తిమోతి 6:19).**

ప్రియమైన **యు.ఇ.యస్.ఐ-టి.యస్** సభ్యులందరికి ప్రభువైన క్రీస్తు నామములో శుభములు.

**యు.ఇ.యస్.ఐ-టి.యస్ ట్రైకాన్-2020** జనవరి మాసంలో జరుపుకొనుటకు, అనేక మంది విద్యార్థులు, గ్రాడ్యుయేట్లు, స్టాఫ్ హాజరు అయిన దానిని బట్టి ప్రభువును స్తుతిస్తున్నాను. మన కృపగల దేవుడు ఎన్నో విషయాలను ట్రైకాన్-2020 థీమ్: 'ఐక్యత - ప్రేమ - ప్రార్థన' ద్వారా పరిచర్యలో విశ్వాసి యొక్క భాగ్యము, బాధ్యత మరియు పరిచర్య పట్ల భారము గురించి చక్కగా ఎన్నో విషయాలు తెలియజేసిన దేవునికి కృతజ్ఞతలు చెల్లిద్దాము.

రాబోవు కాలములో విద్యార్థుల పరిచర్య అభివృద్ధికి మన బాధ్యత ఎంత వరకు ఉంది? అవును. ప్రభువు తన కృప చేత మనకు ఈ పరిచర్యలో పాలిభాగస్తులగుటకు ఎంతో భాగ్యమును ఇచ్చాడు మరియు ఎంతో బాధ్యతను కూడా పెట్టాడు. ట్రైకాన్‌లో నేర్చుకున్న విధంగా మనం కొంత అవసరం లేదా లోటు కోసం ప్రార్థిస్తున్నప్పుడు, మనం ఇవ్వగలిగిన దానిని ఇచ్చి మరియు ఇంకా మిగిలివున్న అవసరం లేదా లోటు కోసం ప్రార్థించాలి. చివరి వరకు, లేదా ఇతరులు ఇచ్చే వరకు వేచి ఉ ండకూడదు. ప్రభువు మనలను ప్రేమించిన దానిని బట్టి వెంటనే స్పందించాలి. ఇది మన పూర్వికులు అనుసరించిన విధానం.

1 తిమోతి 6:17 ప్రకారం సమస్తమును మనకు ధారాళముగా దయచేయు దేవునియందే నమ్మికయుంచుదాం.

ఐక్యతతో - ప్రేమతో - ప్రార్థనతో ధారాళముగా మన గుప్పిలి విప్పి ప్రభువు పరిచర్యలో పాలిభాగస్తులమవుదాం. ఈ ఆర్థిక సంవత్సరాన్ని ఎలాంటి కొరత లేకుండా ముగించునట్లు ప్రభువు దయచేయులాగున మరియు మన స్టడీ సెంటర్ ప్రాజెక్ట్ మే 2020 వరకు పూర్తిచేసుకొనుటకు కావలసిన నిధుల గురించి ఐక్యతతో దేవుని వేడుకుందాం!

ప్రార్థిద్దాం...అందుకుందాం...అనుసరిద్దాం... అందిద్దాం...

**ప్రశ్న:** మా ఇ.యు/ఇ.జి.యఫ్ లో సభ్యులు సమయానికి కాంట్రిబ్యూషన్స్ పంపడము లేదు. రెండు లేదా మూడు నెలలకు ఒకసారి ఇస్తున్నారు. ఎలా చేయాలి?

**జవాబు:** సభ్యులు వారి వారి బిజీ షెడ్యుల్ బట్టి ఇలా జరుగుతూ ఉండవచ్చు కాబట్టి మనము ప్రతి నెల వారికి మన పరిచర్య అవసరముల గురించి, సమయానికి పంపకపోతే కలిగే ఇబ్బందులు తెలియజేస్తూ ఉండాలి. వీలైతే వారితోను మరియు క్రొత్త సభ్యులతోను ప్రతి నెల మాట్లాడి ప్రోత్సహించడము మంచిది.

**స్తుతించండి:**

1. స్టాఫ్‌కు సకాలంలో 100% జీతములు ఇవ్వగలిగిన దాన్ని బట్టి
2. ట్రైకాన్-2020 మిగులుతో ముగించిన దాన్ని బట్టి
3. స్టడీ సెంటర్ నిర్మాణ పనులు వేగముగా జరుగుతున్న దాన్ని బట్టి

**ప్రార్థించండి:**

1. ప్రతి నెల బడ్జెట్ రూ. 7.7 లక్షల కొరకు, నూతన బడ్జెట్‌కు తగిన విధముగా అన్ని ఇయు, ఇజియఫ్‌లు స్పందించులాగున.
2. స్టడీ సెంటర్ రెండవ మరియు మూడవ ఫేజ్ నిర్మాణ పనులు పూర్తి చేయడానికి అవసరమైన రూ. 62 లక్షల కొరకు.

ఇట్లు,
క్రీస్తులోమీ సహోదరుడు,
డి. అనీల్ కుమార్

**UESI - TS MONTHLY REQUIREMENT - Rs. 7.7 Lacs.**

January'2020

| RECEIPTS | Rs. | PAYMENTS | Rs. |
|---|---|---|---|
| General Contribution | 4,42,206 | Field Staff Salaries | 4,27,491 |
| Staff Support | 61,500 | Office Staff Salaries | 68,665 |
| UESI | 1,25,700 | Office Rent | 12,800 |
| Deficit | 68,970 | MUT Contribution | 7,200 |
| | | Repairs & Maintenance | 12,520 |
| | | UESI | 1,50,700 |
| | | Bihar | 16,000 |
| | | NEGF | 3,000 |
| | | | |
| **Total** | **6,98,376** | **Total** | **6,98,376** |

# నూతన ఉజ్జీవానికై ప్రార్థన

నేటి విద్యార్థులను ప్రభావితం చేసే విషపు పోకడలు ఎన్నో!
దురలవాట్లతో జీవితాన్ని దుర్భరం చేసుకుంటున్న విద్యార్థులు
చదువుల్లో ఏకాగ్రత లోపించి, ఉత్తీర్ణత లేక తనువు చాలిస్తున్న విద్యార్థులు
సాతాను విషపు కోరల్లో విద్యార్థులు ఎందరో! మరెందరో!

ఎందుకు జీవిస్తున్నామో తెలీక కొందరు
ఎలా జీవించాలో తెలీక ఇంకొందరు
అభద్రత, భయం, ఒంటరితనంతో కొందరు
జీవితం విలువ తెల్సుకోలేక ఎందరో!

కులతత్వం బాధిస్తుంటే, దారిద్ర్యం వెక్కిరిస్తుంటే
ప్రాంతీయ తత్వం ఉక్కిరిబిక్కిరి చేస్తుంటే
ఉన్మాదం, ఉగ్రవాదం ఉక్కుపాదం మోపుతుంటే
ఆవేదనతో ఆనందాన్ని ఎక్కడో వెదుకుతున్న విద్యార్థులు

కాలానుగుణంగా మనకు ఉజ్జీవం అవసరం
ఉజ్జీవం పరిశుద్ధులుగా, ప్రత్యేకంగా జీవింప చేస్తుంది
ఉజ్జీవం స్పష్టమైన దర్శనం, లక్ష్యం కలిగిస్తుంది
ఉజ్జీవం దేవుని మనస్సును, ఇష్టాన్ని గ్రహించేలా చేస్తుంది

ఉజ్జీవం పొందిన వారు విశ్వాసంతో ప్రార్థిస్తారు
ఉజ్జీవం పొందిన వారు వాక్యానికి, దైవ చిత్తానికి విధేయత చూపిస్తారు
ఉజ్జీవం పొందిన వారు దేవుని శక్తి పై ఆధారపడతారు
ఉజ్జీవం పొందిన వారు నశించే వారిని రక్షణలోకి నడిపిస్తారు
ఉజ్జీవం పొందిన మనం వేటిపై ఆసక్తి చూపుతున్నాం?

హిజ్కియా వలె దేవుని దృష్టిలో యథార్థ హృదయం, నీతి, విశ్వాసం,
విధేయత, మంచితనం కల్గి, ఎదురయ్యే పరీక్షలు, ప్రయత్నాలలో,
వెంబడించుటలో వెనుతిరుగక దేవుని కృపకై కన్నీటితో ప్రార్థించే

ప్రార్థనా యోధులమౌదాం!
చేజారుతున్న విద్యార్థులకు నిస్వార్థంగా చేయూతనిద్దాం!
మౌలిక విలువలు కల్గి విలువలతో కూడిన సమాజంకై ప్రార్థిద్దాం! పాటుపడదాం!

– సహోదరి. బ్యూలా హరిబాబు,
వరంగల్.

Edited Printed and Published by Mr. Sudhir Kumar Gaddam for UESI-TS Publication Trust, Flat No.107, Archana Enclave, Near Mahindra Hills Cross Road, East Marredpally, Secunderabad-500026 and Printed at Marvellous Printers, Nallakunta, Hyderabad.